

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 349 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 24 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు

# దశాబ్దాల నాటి కల సాకారం

- త్వరలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా 1400 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు
- 20ఏళ్ల సమస్యకు పరిష్కారం దొరికిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నరు.
- వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నకిలీ పత్రాలు ఇచ్చి మోసం చేశారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం
- వైఎస్సార్సీపీ ప్రభుత్వం కాలనీకి ఏమీ చేయలేదని విమర్శిస్తున్నారు.



2లో

అమరావతి : 20 ఏళ్లుగా ఇళ్ల పట్టాలు లేక సమస్యలు ఎదుర్కొంటున్న నెల్లూరు భగత్ సింగ్ కాలనీ వాసుల సమస్యకు మంత్రి నారాయణ పరిష్కారం చూపారు. త్వరలో సీఎం చేతుల మీదుగా 1400 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందించనున్నారు. మంత్రి నారాయణ కృషితో ఇళ్ల పట్టాల సమస్య క్యాబినెట్?లో పరిష్కారమైంది. ఏళ్లుగా ఇళ్ల స్థలాలకు పట్టాలిస్తామని ఎందరో బూటకపు హామీలు ఇచ్చారని కానీ కూటమి ప్రభుత్వంలో తమ కల నెరవేరిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 12, 13 సంవత్సరాల నుంచి మేము ఎంతగానో కష్టపడ్డాము. మంత్రి నారాయణ మాకు రోడ్లు వేయించారు. కాలనీలోని మురుగు కాలువల వ్యవస్థని బాగు చేయించారు. రోడ్లు, లైట్ల సౌకర్యాలు కల్పించి అన్ని విధాలా మాకు అండగా ఉంటున్నారు. ఇప్పుడు ఇళ్ల పట్టాలు కూడా ఇప్పిస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది. ప్రతీ సారీ ఎన్నికలప్పుడు ఎందరో నాయకులు పట్టాలిప్పిస్తామని ఇచ్చిన మాటలు గాలికొదిలేశారు. కానీ మంత్రి నారాయణ మాకు అండగా ఉండి మా సమస్యలు పరిష్కరిస్తున్నారు. 20ఏళ్ల సమస్యకు పరిష్కారం దొరికిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నరు. గత వైఎస్సార్సీపీ పాలనలో నకిలీ పట్టాలు ఇచ్చారని, వాటి వల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు. ఇక్కడ నివసించే వాళ్లందరూ కార్మిక కుటుంబాలే. వీరందరూ చిన్నపాటి ఇళ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారు. ఎదైనా అత్యవసర పరిస్థితి వస్తే ఈ స్థలాలను అమ్ముకోవడం, బ్యాంకుల నుంచి రుణం పొందడానికి పనికి రాకపోవడంతో వారెన్నో కష్టాలు పడుతుండేవారు. పిల్లలకు పెళ్లిల్లు చేయాలన్నా ఇంటి స్థలానికి హక్కులు లేక పోవడంతో

# ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేసేది పాకిస్థాన్

- పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందన్న అమిత్ షా- దాయాది దేశంపై తీవ్ర విమర్శలు
- "ఆపరేషన్ సిందూర్?లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం.
- ఉగ్రవాదుల వెనక ఎవరు ఉన్నారనే విషయం అన్ని దేశాలకు అర్థమైంది."
- భారత్ అనేక దశాబ్దాలుగా పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటోందన్నారు.
- ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ రక్షణ ఆయుధాల విజయాన్ని చూశాం.



2లో..

ఢిల్లి : భారత్?లో ఉగ్రవాదం పూర్తిగా పాకిస్థాన్ స్పాన్సర్ చేసినదే అనే వాస్తవాన్ని 'ఆపరేషన్ సిందూర్' బయటపెట్టిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్ తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని, పాక్ దుష్ట కార్యకలాపాలను అడ్డుకుందని తెలిపారు. దిల్లీలో బీఎస్ఎఫ్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. "ఆపరేషన్ సిందూర్?లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం. అయితే పాకిస్థాన్ ఆర్మీ స్థావరాలు, పౌరులు, వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకోలేదు. ఉగ్రవాదులను టార్గెట్ చేశాం. కానీ ఉగ్రవాదులపై దాడిని తనపై దాడిగా పాక్ భావించింది. అందుకే భారత పౌరులను టార్గెట్ చేసింది. అయినా మన వైమానిక రక్షణ వ్యవస్థ ముందు విజయం సాధించలేకపోయారు. పాక్ సైన్యం మాత్రం నిషేధిత ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరై, టెర్రరిజానికి మద్దతు పలికింది. వారి చర్యలను ప్రపంచం మొత్తం చూసింది. ఉగ్రవాదుల వెనక ఎవరు ఉన్నారనే విషయం అన్ని దేశాలకు అర్థమైంది."


**అమిత్ షా, కేంద్ర హోంమంత్రి**

### మోదీ సంకల్పం, సైనికుల అద్భుత ప్రదర్శన వల్లే విజయం : అమిత్ షా

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బలమైన రాజకీయ సంకల్పం, నిఘా సంస్థలు అందించిన కచ్చితమైన సమాచారం, త్రివిధ దళాల అద్భుత ప్రదర్శన వల్లే ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయ్యిందని అమిత్ షా కొనియాడారు.

## దేశంలో మళ్లీ పెరుగుతున్న

# కరోనా కేసులు



2

- బెంగళూరులో 9 నెలల బాలుడికి కొవిడ్ నిర్ధారణ
- కేరళలో మే నెలలో 182 కేసులు నమోదు
- కర్ణాటక రాజధాని బెంగళూరులో తొమ్మిది నెలల పసికందుకు కరోనా సోకినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు.

అమరావతి :దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి మరోసారి నెమ్మదిగా పంజా విసురుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో కొవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

## కేంద్రమంత్రి జితేంద్ర సింగ్‌తో

# సీఎం చంద్రబాబు భేటీ..

- కేంద్రమంత్రి జితేంద్ర సింగ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు.
- ఆంధ్రప్రదేశ్‌ను అంతరిక్ష తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్రమంత్రికి సీఎం ప్రతిపాదనను సమర్పించారు.
- రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి.
- ఏపీలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సహకారంపై చర్చించారు.



మిగతాది 2లో

న్యూఢిల్లీ, మే 23: హస్తినలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. కేంద్ర మంత్రులతో చంద్రబాబు వరుసగా భేటీలు అవుతున్నారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, భూ విజ్ఞాన శాఖల మంత్రి జితేంద్ర సింగ్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరుతూ ఒక సమగ్ర ప్రతిపాదనను సీఎం సమర్పించారు. ఈ ప్రతిపాదనలో రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిలో ఒకటి ఇస్రో షార్ అంతరిక్ష కేంద్రం సమీపంలో, మరొకటి లేపాక్షి వద్ద ఉంటాయి. ఉపగ్రహాల ఉత్పత్తి,

## కోకో రైతుల కోసం

# ప్రత్యేక చట్టం



2

అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర

కోకో రైతులతో మంత్రి అచ్చెన్నాయుడు

ఉద్యాన పంటలపై అధికారులతో సమీక్ష

రైతులకు ఎక్కడ ఇబ్బంది ఉంటే అక్కడ కూటమి ప్రభుత్వం ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

అమరావతి : రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ ఆత్మహత్య చేసుకోకూడదనే ఉద్దేశంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఏలూరు నగరంలో పర్యటించిన ఆయన కలెక్టరేట్?లో ఉద్యాన పంటలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం గోదావరి సమావేశ మందిరంలో కోకో రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో మరో మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వదిలిన బాణం..



2లో

- తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ లేఖ హాట్ టాపిక్‌గా మారింది.
- ఈ లేఖపై బీజేపీ ఎంపీలు స్పందించారు.
- కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత..
- ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు.

## ఎన్నిసార్లైనా ప్రధానిని కలుస్తా..

# నిధులు తెస్తా

- జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందని సీఎం రేవంత్ అన్నారు.
- తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు.
- జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు.
- భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని..
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కంకణం కట్టుకున్నామని స్పష్టం
- నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు.



మిగతాది 2లో

సంగారెడ్డి, మే 23: ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని అన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి . తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లైనా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అ న్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు (శుక్రవారం) జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు.

## మెట్రో రైల్ ప్రయాణికులకు

# శుభవార్త..



2

- హైదరాబాద్ నగరం అంటే మనకు ముందుగా గుర్తొచ్చేది ట్రాఫిక్.
- హైదరాబాద్ ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజల్ని రక్షించడానికి మెట్రో ఓ వరంగా మారింది.

హైదరాబాద్ :సాధారణ బస్ ఛార్జీలతో పోల్చుకుంటే మెట్రో ఛార్జీలు కొంచెం అధికంగా ఉంటాయి. ఇదే ప్రయాణికులకు కొంచెం ఇబ్బందిగా ఉండేది. అయితే, ఛార్జీల విషయంలో కూడా ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదని మెట్రో యజమాన్యం నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరం అంటే మనకు ముందుగా గుర్తొచ్చేది ట్రాఫిక్. ట్రాఫిక్ హెవీగా ఉంటే ఒక కిలోమీటర్ ప్రయాణానికి గంటల సమయం పడుతుంది. హైదరాబాద్ ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజల్ని రక్షించడానికి మెట్రో ఓ వరంగా మారింది. మెట్రో పుణ్యమా అని జనం ట్రాఫిక్ చింత లేకుండా.. ఎక్కువ దూరాన్ని తక్కువ సమయంలో ప్రయాణిస్తున్నారు.

# దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

ముఖ్యంగా కర్ణాటక, కేరళ వంటి పొరుగు రాష్ట్రాల్లో కొత్త కేసులు వెలుగుచూడటంతో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ కూడా అప్రమత్తమైంది. కర్ణాటక రాజధాని బెంగళూరులో తొమ్మిది నెలల పసికందుకు కరోనా సోకినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. హొస్కోటే ప్రాంతానికి చెందిన ఈ చిన్నారిని అనారోగ్యంతో మొదట ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కలాసిపాల్యలోని వాణి విలాస్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నిర్వహించిన పరీక్షల్లో మే 22న చిన్నారికి కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని కర్ణాటక కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి హర్ష్ గుప్తా తెలిపారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రమైన కేరళలోనూ కరోనా కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మే నెలలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 182 కొత్త ఇన్ఫెక్షన్లు నమోదైనట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ హెచ్చరించారు. జిల్లాల వారీగా చూస్తే, కొట్టాయం జిల్లాలో అత్యధికంగా 57 కేసులు నమోదు కాగా, ఎర్నాకుళంలో 34, తిరువనంతపురంలో 30 కేసులు బయటపడ్డాయి.

# కరోనా కలకలం..

ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హెూం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హెూం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది. ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి-వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.ò

# ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేసేది పాకిస్థాన్

భారత్ అనేక దశాబ్దాలుగా పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటోందన్నారు. 2014కి ముందు దేశంలో చాలా ఉగ్రదాడుల జరిగినా, పాక్?కు సరైన సమాధానం ఇవ్వలేదని విమర్శించారు. "2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. ఈ తర్వాత ఉరిలో మన సైనికులపై ముష్కరులు దాడి చేశారు. వెంటనే సర్జికల్ స్ట్రైక్స్ చేశాం. ఆ తర్వాత పుల్వామా దాడి జరిగింది. దానికి ధీటైన సమాధానం ఇచ్చాం. ఇప్పుడు పహల్గాంలో మతం అడిగి మరి అమాయక పర్యటకులను చంపారు. అందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం"

**అమిత్ షా, కేంద్ర హెూంమంత్రి**

"దేశం మొత్తం సాయుధ దళాలు, బీఎస్ఎఫ్ పట్ల గర్వంగా ఉంది. ఉద్రిక్తతల సమయంలో బీఎస్ఎఫ్ సరిహద్దును వదిలి వెళ్లలేదు. దేశ భద్రతలో బీఎస్ఎఫ్ పాత్ర ప్రశంసనీయం. బంగ్లాదేశ్?తో సహా అంతర్జాతీయ సరిహద్దులను కాపాడటంలో బీఎస్ఎఫ్ పాత్ర ఉంది. 1965-2025 వరకు దేశ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన 2,000 మందికి పైగా సరిహద్దు గార్డులకు సెల్యూట్ చేస్తున్నా. ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ రక్షణ ఆయుధాల విజయాన్ని చూశాం. మోదీ నాయకత్వంలో స్వావలంబన వైపు కదులుతామని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. పాకిస్థాన్, బంగ్లాదేశ్ తాలుక రెండు ముఖ్యమైన సరిహద్దులను బీఎస్ఎఫ్ కాపాడుతుంది" అని అమిత్ షా తెలిపారు.

# ఎన్నిసార్లైనా ప్రధానిని కలుస్తా.. నిధులు తెస్తా

జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుంది అని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పుల బాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కంకణం కట్టుకున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. 'మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది' అని వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామన్నారు. ప్రతిపక్ష నేతల అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర, కొండా సురేఖ పాల్గొన్నారు.

## మెట్రో రైల్ ప్రయాణికులకు శుభవార్త..

# భారీగా తగ్గిన ఛార్జీలు..

అయితే, సాధారణ బస్ ఛార్జీలతో పోల్చుకుంటే మెట్రో ఛార్జీలు కొంచెం అధికంగా ఉంటాయి. ఇదే ప్రయాణికులకు కొంచెం ఇబ్బందిగా ఉండేది. ఛార్జీల విషయంలో కూడా ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదని మెట్రో యజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో ఛార్జీలను తగ్గించింది. తగ్గిన ఛార్జీలు శనివారం నుంచి అమలు కానున్నాయి.

### తగ్గిన ఛార్జీల వివరాలు

తగ్గిన మెట్రో ఛార్జీల ప్రకారం.. కనీస ధర 11 రూపాయలుగా కాగా.. గరిష్ట ధర 69 రూపాయలుగా ఉంది. రెండు కిలోమీటర్ల వరకు మెట్రో ఛార్జీని 12 రూపాయల నుంచి 11 రూపాయలకు తగ్గించారు. 2 నుంచి 3 కిలోమీటర్ల వరకు ఛార్జీని 18 రూపాయల నుంచి 17 రూపాయలకి.. 4 నుంచి 6 కిలో మీటర్ల వరకు ఛార్జీని 30 నుంచి 28 రూపాయలకు.. 6 నుంచి 9 కిలోమీటర్ల వరకు ఛార్జీని 40 నుంచి 37 రూపాయలకు వరకు తగ్గించారు. 9 నుంచి 12 కిలోమీటర్ల వరకు ఛార్జీ 50 నుంచి 47 రూపాయలకు.. 12 నుంచి 15 కిలోమీటర్ల వరకు ఛార్జీ 55 నుంచి 51 రూపాయలకు.. 15 నుంచి 18 కిలోమీటర్ల ఛార్జీ 60 నుంచి 56 రూపాయలకు.. 18 నుంచి 21 కిలోమీటర్ల ఛార్జీ 66 నుంచి 61 రూపాయలకు.. 21 నుంచి 24 కిలోమీటర్ల ఛార్జీని 70 నుంచి 65 రూపాయలకు.. 24 కిలోమీటర్లకు పైగా ఉండే ప్రయాణ ఛార్జీ 75 రూపాయల నుంచి 69 రూపాయలకు తగ్గించారు. తగ్గిన ఛార్జీలతో మెట్రో ప్రయాణికులకు ఎంతో మేలు జరగనుంది. రాబోయేది వర్షాకాలం కాబట్టి.. జనం మెట్రో ప్రయాణానికి మొగ్గుచూపే అవకాశం ఉంది.

# కోకో రైతుల కోసం ప్రత్యేక చట్టం

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కోకో గింజలు కొనుగోలు చేసే కంపెనీలు కుమ్మక్కై అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర చెల్లించకుండా రైతులను వేధిస్తున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కంపెనీలతో మాట్లాడిన మంత్రి అచ్చెన్న ఈ ఏడాది రైతుల వద్ద ఇప్పటి వరకూ ఉన్న మొత్తం కోకో గింజలు కొనుగోలు చేసేలా వారిని ఒప్పించారు. ఇకపై కోకో రైతులు ఇబ్బందులు పడకుండా వచ్చే ఏడాది నుంచి ఒక ప్రత్యేకమైన చట్టం తీసుకువచ్చి అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర వచ్చేలా చూస్తామని రైతులకు మంత్రి హామీ ఇచ్చారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి పేరుతో రైతులను మోసం చేసిందని ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది ఉంటే అక్కడ కూటమి ప్రభుత్వం ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

## భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు

# - దశాబ్దాల నాటి కల సాకారం

ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నకిలీ పత్రాలు ఇచ్చి మోసం చేశారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయింపు - సీఆర్డీఏ సమావేశంలో నిర్ణయం

పెన్నా నదికి సమీపంలో ఉన్న భగత్ సింగ్ కాలనీలోకి వరద నీరు రాకుండా ప్రస్తుతం గోడ నిర్మాణం చేశారు. దీంతో ముంపు భయం లేకుండా పోయింది. 2014లో టీడీపీలో మంత్రి నారాయణ వేసిన రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ మాత్రమే ఉందని స్థానికులు చెబుతున్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం కాలనీకి ఏమీ చేయలేదని విమర్శిస్తున్నారు.

# కేంద్రమంత్రి జితేంద్ర సింగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ..

మొదటి పేజి తరువాయి



ప్రయోగ వాహనాల అభివృద్ధి, పరిశ్రమల సహకారానికి ఇవి సమగ్ర కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అంతరిక్ష సాంకేతికత సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజేశారు. ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలకు ఈ నియామకం దిశానిర్దేశం చేస్తుందని వివరించారు. వ్యూహాత్మక స్థానం, పారిశ్రామిక బలం, భవిష్యత్తుకు సిద్ధమైన మౌలిక సదుపాయాలతో, భారతదేశ అంతరిక్ష రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. కేంద్రం ఈ విప్లవాత్మక మార్పులను గుర్తించి, తగిన భాగస్వామ్యం కల్పిస్తుందనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. అంతకుముందు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం కలిశారు. ఈ సమావేశంలో పోలవరం - బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనను సమర్పించారు. గోదావరి వరద నీటిని ఏపీలోని కరువు పీడిత ప్రాంతాలకు మళ్లించడమే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లక్ష్యం. జల్ జీవన్, బ్లూ రివల్యూషన్, మేక్ ఇన్ ఇండియా వంటి జాతీయ మిషన్ల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత దిగువ రాష్ట్రంగా మిగులు జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును కూడా ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. పోలవరం-బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించిన వివరాల డీపీఆర్ త్వరలో సమర్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పనులను త్వరగా ముందుకు తీసుకెళ్లడానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు అభ్యర్థించారు.కాగా.. ఈరోజు (శుక్రవారం) ఉదయం కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం సమావేశమై... ఏపీలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సహకారంపై చర్చించారు. పీఎం సూర్యఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు సోలార్ రూఫ్ టాప్ కేటాయింపులు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. కేంద్రం సహకరిస్తే పునరుద్పాదన ఇంధన వినియోగంలో ఏపీ.. భవిష్యత్‌లో దేశానికి మార్గనిర్దేశం చేయగలదని అన్నారు. ఆపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయిన సీఎం చంద్రబాబు.. ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరో స్పేస్ ప్రాజెక్టులపై చర్చించారు.

మొదటి పేజి తరువాయి

# కాంగ్రెస్ వదిలిన బాణం..




హైదరాబాద్, మే 23: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖపై ఇప్పటికే రేవంత్ క్యాబినెట్‌లోని పలువురు మంత్రులు స్పందించారు. తాజా కవిత లేఖపై బీజేపీ సైతం స్పందించింది. ఆ క్రమంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు. కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. డాడీకి రాసిన లేఖ ఒక ఓటీటీ ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తాయన్నారు. ప్రజలను బీజేపీ జైలుకు పంపదన్నారు. చట్టం మాత్రమే పంపుతుందని చెప్పారు. ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు. అయితే ప్రతీ సర్వేలో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. శబ్దం లేకుండా, అధికారం లేకుండా, కేవలం ప్రజల నమ్మకంతోనే తమ పార్టీ ప్రజల్లో అంతర్లీన ప్రవాహంగా వెళు_ందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిజమైన మార్పుతోపాటు అభివృద్ధిని సైతం కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయం.. కుటుంబ డ్రామా కాదన్నారు. ఆ మార్పు బీజేపీతోనే అవుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక కల్వకుంట్ల కవిత లేఖపై బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పందించారు. కవిత లేఖ రాజకీయ పంచాయితీనా? ఆస్తుల పంచాయితీనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్లు కనిపిస్తోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి కవిత వెళ్లే అవకాశాలు కనపడుతున్నాయన్నారు. కవిత లేఖ డ్రామా వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనిపిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వారసత్వ చిచ్చు నిజమని తెలుస్తోందన్నారు. కవితను బయటకు పంపేందుకే కేటీఆర్, హరీశ్‌రావు ఒకటయ్యారని తెలిపారు. ఎవరు ఏం చేసినా తెలంగాణలో మాత్రం బీజేపీదే అధికారమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

## పైలట్ మండలాల్లోనే ఇన్ని సమస్యలా..

# భూ భారతి ప్రజల కష్టాలు తీర్చుతుందా?




రైతు భరోసా కొరకు గతంలో అమలు చేసిన భూ ప్రక్షాళన కార్యక్రమం, కొత్త పట్టాదారు పాసు పుస్తకాల చట్టం అమలు కాలక్రమంలో అటకెక్కింది. వీటిని గమనించిన ప్రతిపక్ష కాంగ్రెస్ ఎన్నికల హామీలలో భాగంగా అధి కారంలోకి వస్తే భూసమస్యల పరిష్కారానికి కొత్త విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి భూభారతి చట్టాన్ని రూపొందించింది. ఏప్రిల్ 14 నుంచి భూభారతిని అమలులోకి తెచ్చింది.

నాలుగు దశాబ్దాల సామాజికోద్యమ స్వరం

అయితే ఇల్లు అలకగానే పండగ కాదు. కొత్త చట్టం అమలులోకి తీసుకువచ్చినా, దానిని సమర్థవంతంగా ఉపయోగంలోకి తేవాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే. వారు చిత్త శుద్ధితో పని చేస్తే కొంతలో కొంతైనా రైతులకు ఉపశమనం దొరకవచ్చును.

సరళీకృతమైన తొలి మెట్టు.. ఈ సారైనా విజయవంతం అయ్యేనా?

లోపాలను సరిదిద్దుటకై..

2018లో రెండోసారి పాలన పగ్గాలు చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖను నిర్లక్ష్యం చేసింది. రైతులకు భూమి హక్కును దాఖలు పరిచే పట్టాదారు పాసు పుస్తకాల చట్టం-1971 రద్దు చేసి, దాని స్థానంలో కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాల చట్టం - 2020ని అమల్లోకి తెచ్చింది. మరో ఉత్తర్వును జారీ చేసి గ్రామ రెవెన్యూ అధికార వ్యవస్థను రద్దు చేసింది. దీంతో రెవెన్యూ పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. రైతుల కష్టాలు మరింత రెట్టింపయ్యాయి. అందుకే గతంలోని రెవెన్యూ విధాన లోపాలను సరిదిద్దుటకై భూభారతిని రూపొందించింది. అయితే దశాబ్ద కాలంగా కిందిస్థాయి రెవెన్యూ అధికార యంత్రాంగం నిర్వీర్యం కావడంతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు అధికారులు, ఇతర సిబ్బంది కొరత ఆ శాఖను వెంటాడుతోంది. అందుకే దాని పటిష్ట అమలుకై రెవెన్యూ శాఖలోని ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేసింది. అయితే ప్రజల కష్టాలను తీర్చడంలో రెవెన్యూ ఉద్యోగులు ఎంత మేరకు పని చేస్తారనేది ఇప్పుడు సవాలుగా మారనుంది.

గౌడన్నల జీవితాలకు భరోసా ఏది?

సగం సమస్యలు ఇవే..

భూభారతి అమల్లోకి వచ్చిన రెండోవరోజే ప్రభుత్వం నాలుగు జిల్లాల్లో నాలుగు మండలాలను పైలట్ మండలాలుగా తీసుకుంది. ఏప్రిల్ 17 నుంచి గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించింది. ములుగు జిల్లాలోని వెంకటాపూర్ చిన్న మండలం.. ఇందులో కేవలం తొమ్మిది గ్రామాలున్నాయి. కానీ వచ్చిన దరఖాస్తులు మాత్రం అన్ని మండలాల కంటే అధికం. మొత్తం దరఖాస్తులలో రైతులు ఎక్కువగా ఏ సమస్యలపై పరిష్కారం కోరుతున్నారో చూస్తే.. నాలుగు మండలాల దరఖాస్తులలో కొత్త పాస్ పుస్తకాలకై 30%, సాదాబైనామా దరఖాస్తులు 24% ఉన్నాయి. అసైన్డ్ భూముల సమస్యలపై 17% దరఖాస్తులు వచ్చాయి. సాదాబైనామా, అసైన్డ్ భూ సమస్యలను కలిపితే 41%. అంటే ఈ రెండే మొత్తంలో సగానికి దగ్గరగా ఉన్నాయి.

- ఇల్లు ప్రశాంతంగా ఉంటే.. డార్జిలింగ్ అవసరం లేదు!

### వింత నిర్ణయాలతో సమస్యలు జటిలం..

బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామా అమలు కోసం జీవో నం. 112ను తేదీ. 12-10-2020లో జారీ చేసింది. ఇదిలా ఉండ గానే 29-10-2020లో కొత్త పట్టాదారు పాసు పుస్తకాల చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. అప్పటికే సాదాబైనామా దరఖాస్తుల అమలును దృష్టిలో ఉంచు కుని జీవో నం. 120ను జారీచేసి సాదాబైనామాల గడువును మరో నెల వరకు పొడిగించింది. అయితే ఈ జారీ చేసిన జీవోలు రద్దు చేయబడిన పట్టాదారు పాసు పుస్తకాల చట్టం-1971ని అనుసరించి చేయడం వింతల్లో కెల్లా వింత. మరి రద్దైన చట్టంలోని సాదాబైనామాలు ఎలా క్రమబద్ధి కరించబడతాయో ఉత్తర్వులిచ్చిన అత్యున్నతాధికారులకే తెలియాలి! అధికారుల హాస్యాస్పద నిర్ణయాలతో సమస్యలు మరింత జటిలం కావడంతో విసిగి వేసారిన రైతులు హైకోర్టులో కేసులు ఫైల్ చేయడం, సాదాబైనామాల అమలు నిలిచిపోవడం మనందరికి తెలిసిన చరిత్రే.

అధికారుల అలసత్వం కారణంగా..

రాష్ట్రంలో గత పదేళ్లుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిం చలేదు. అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికై ధరణిలో ఎలాంటి మార్గాలను చూపెట్టలేదు. దానిలోని మాడ్యూల్స్‌ను పూర్తి చేయడమనేది పద్మవ్యూహంగా మారి రైతులు పరిష్కారాల కోసం తిరగడమే మానేసి, ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచుకున్నారు. ప్రభుత్వ విధానాలు పక్కన పెడితే రెవెన్యూ అధికారుల వైఫల్యాలు కూడా ఇందులో లేకపోలేదనిపిస్తుంది. సాదాబైనామాల అమలు కోసం ప్రభుత్వం 2016లో జీవో నం.153ను, 2017లో జీవో నం.217లను జారీ చేసింది. వీటి ప్రకారం సాదాబైనామాలను క్రమబద్ధీకరించే అధికారం తహశీల్దార్లకు కట్టబెట్టటం జరిగింది. పైగా గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వనంత సమయం కూడా ఇచ్చింది. 2020లో కొత్త చట్టం అమలయ్యే వరకు వారి అధికారాల్లోను ఎలాంటి కోతలు విధించబడలేదు. అయినా ఉన్నతాధికారులు విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించారనడానికి ఇప్పుడు వచ్చిన దరఖాస్తులే నిదర్శనం.

### రాజకీయ జోక్యం మంత్రదండం కాదు!

జూన్ 2 నుంచి పూర్తి స్థాయిలో భూ భారతి చట్టాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. కానీ పైలట్ మండలాలోని దరఖాస్తుల పరిష్కారాలే ఆందోళనను కలిగిస్తున్నాయి. ఇక రాష్ట్రం మొత్తం సంగతి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. రైతు సమస్యలు కేవలం రాజకీయ ప్రేరేపితంతో పరిష్కారం కావు. రాజకీయ జోక్యమనేది అధికారులను పని చేయడానికి కొంత వెసులుబాటు కల్పిస్తుందనేది వాస్తవం. అయితే రాజకీయ జోక్యం సమస్యలను పరిష్కరించే మంత్రదండమేమీ కాదని అధికారులు అర్థం చేసుకోవాలి. అధికారుల దగ్గర సత్వర పరిష్కారాలు చూపే అద్భుత శక్తులేమి లేకపోవచ్చు. కానీ చిత్తశుద్ధితో పని చేస్తే కొంతలో కొంతైనా రైతులకు ఉపశమనం దొరకవచ్చు. అందుకే రెవెన్యూ అధికారులు, ఇతర సిబ్బంది వారి వైఖరి మార్చుకొని, రైతుల కష్టాలకు మానవీయ కోణంలో పరిష్కారాలు చూపడం అత్యవసరం.

# నాలుగు దశాబ్దాల సామాజికోద్యమ స్వరం

నరెడ్ల శ్రీనివాస్ గుర్తొచ్చినప్పుడల్లా ఆయన స్నేహాలూ, స్మృతులూ, జ్ఞాపకాలూ తడి తడి గానే ఉంటాయి, ఎప్పటికయినా స్నేహాలూ స్మృతులూ మాని పోతాయి, కానీ జ్ఞాపకాలూ ఆయన సేవలూ మిగిలిపోతాయి. నరెడ్ల శ్రీనివాస్ .. అలిశెట్టి చుర కలకు చిందు లేసాడు, ముక్తకాలకు మురిసిపో యాడు, వీవీసార్ ఉపన్యాసాలకు ఊగిపోయాడు. సమాజంలో ఒకడై అన్నీ తానే అయి చట్టపరిధిలో అన్నివేళలా ఆపన్నులకు ఆసరాగా నిలబడ్డాడు. ఉత్తర తెలంగాణా జిల్లాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా సామాజికోద్యమ స్వరం ఆయనది. ఆ గొంతుని కరోనా రక్కసి నిర్దాక్షిణ్యంగా తన నోట కరుచుకొని ఎత్తుకెళ్లిపోయింది.

పైలట్ మండలాల్లోనే ఇన్ని సమస్యలా.. భూ భారతి ప్రజల కష్టాలు తీర్చుతుందా?

కరీంనగర్ కేంద్రంగా సాహిత్య సాంస్కృతిక సామాజిక ఉద్యమాలతో మమేకం అయిన నరెడ్ల శ్రీనివాస్ ఒక ఉద్యమ కేంద్రం. మట్టి కాళ్లతో నడిచాడు, 'మట్టి' కళ్ళలోంచి రాలే కన్నీటిని తుడిచే ప్రయత్నం చేశాడు. చేయి చేయి కలిపి భుజం తట్టి ఆసరాగా నిలబడ్డాడు. కానీ రెండు నవ్వుల్నీ, నాలుగు మాటల్నీ మిగిల్చి మౌనమునిలా వెళ్ళిపోయాడు. ఆయన చట్ట పరిధిలో ప్రజలకు ఉపయోగకర కార్యక్రమాలు చేపట్టాడు. గడ్డిపోచలా ఏ చట్టం ఆసరా దొరికినా దాన్ని ఆయుధం చేసుకుని ఈ వ్యవస్థ పై అక్రమార్కులపై ప్రశ్నల్ని సంధించి నిలదీసి ఉద్యమాల్ని నిర్మించి పెద్ద శూన్యాన్ని మిగిల్చి వెళ్ళిపోయాడు.

సరళీకృతమైన తొలి మెట్టు.. ఈ సారైనా విజయవంతం అయ్యేనా?

### సామాజిక ఉద్యమాల నేత


నరెడ్ల శ్రీనివాస్, కరీంనగర్ కేంద్రంగా అనేక సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించాడు. నిరంతరం ప్రజా సమస్యల పట్ల దీక్షతో కృషి చేశారు. ఏడు దశాబ్దాల క్రితం హుజురాబాద్‌లో పేద కుటుంబంలో జన్మించిన శ్రీనివాస్ తన విద్యార్థి జీవితంలోనే ప్రగతిశీల భావాలతో ప్రేరితుడయి శ్రీశ్రీ కవిత్వాన్ని అభిమానించాడు. విద్యార్థిగా ఉన్నప్పుడే నల్లా ఆదిరెడ్డి లాంటి విప్లవ యోధుల సహచర్యం ఆయనకు సమాజం గురించి ఆలోచించడం నేర్పింది. 1972%-%73 ప్రాంతంలోనే మిత్రులతో కలిసి హుజురాబాద్‌లో సాహితీ సంస్థను ఆరంభించాడు. దాని ద్వారానే శ్రీశ్రీని హుజురాబాద్‌కు రప్పించి ఊరేగించి సభల్ని నిర్వహించాడు.

గౌడన్నల జీవితాలకు భరోసా ఏది?

వినియోగదారుల కోర్టుల్లో వేలాది కేసులు వేసి..

కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీలో డిగ్రీ, ఉస్మానియాలో పీజీ చదివిన తర్వాత సివిల్స్ పరీక్షల వైపు దృష్టి పెట్టినా, యూనియన్ బ్యాంక్‌లో చేరిపోయాడు. బ్యాంకులో వచ్చిన పదోన్నతిలో భాగంగా శ్రీనివాస్ గుజరాత్ వెళ్ళాడు. అక్కడ అప్పుడు ఉధృతంగా ఉన్న వినియోగదారుల ఉద్యమ ప్రేరణతో కరీంనగర్‌లో మొట్టమొదట కరీంనగర్ వినియోగ దారుల మండలి స్థాపించి వినియోగదారుల పరిరక్షణ చట్టం కింద ఫోరం కోర్టుల్లో వేలాది కేసులు వేస్తూ మోసపోయిన వినియోగదారులకు కోట్లాది రూపాయల నష్ట పరిహారాలు ఇప్పించాడు. ఆపన్నుల కన్నీళ్లు తుడవడమే తన కర్తవ్యంగా భావించి పూర్తిస్థాయిలో వినియోగదారుల ఉద్యమ కార్యకర్తగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్టేట్ కమిషన్, నేషనల్ కమిషన్ దాకా కేసులు వేస్తూ ముందుకు సాగాడు. ఈ క్రమంలో అనేక ఒత్తిడులు, బెదిరింపులను లెక్కచేయలేదు.

## నేడు చౌడేశ్వరి ఆలయంలో జ్యోతుల పూజలు



సింహాద్రిపురం (కదిలించే వార్త) మే 23: సింహాద్రిపురం గ్రామ ప్రజలకు తెలియజేయడం ఏమనగా శ్రీ కొత్తూరు చౌడేశ్వరి దేవాలయ24బి05బి2025 శనివారం సాయంకాలం నుంచి ఆదివారం ఉదయం నాలుగు గంటలకు జ్యోతులు మరియు 25బి05-2025. తేదీ ఆదివారం ఉదయం నాలుగు గంటలకు జ్యోతులు మరియు కడవ బోనము జరగబడును కావున ప్రజలందరూ శనివారం సాయంకాలం నుండి కార్యకలాపాలు పాల్గొనవలసిందిగా ఆలయ నిర్వాహకులు మరియు తొగట వీర క్షత్రియ మరియు సింహాద్రిపురం గ్రామ ప్రజలు పిలుపునిచ్చారు. ఈ అమ్మవారి ఆశీ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు

## తెలుగు ప్రజల గుండెల్లో తిరుగులేని నేత వైఎస్ రాజారెడ్డి

### ఘనంగా వైయస్ రాజారెడ్డికి ఘన నివాళులు అర్పించిన వైసిపి నాయకు లు



పులివెందుల అర్బన్:(కదిలించే వార్త) మే 23: దివంగత నేత పులివెందుల పులి బిడ్డ పెద్దాయన వైయస్ రాజారెడ్డి వర్ధంతి సందర్భంగా పులివెందుల లోని పాత ఎమ్మెల్యే ఆఫీస్ వద్దవైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ కోడి రమణ, పార్నపల్లి కిషోర్, వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో రాజారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల చరిత్రలో పెద్దాయనది ఒక ప్రత్యేకత. పేదలకు తమ కుటుంబాన్ని నమ్ముకున్న వారికి అండగా నిలిచే వారు. కరవు పరిస్థితుల్లోనూ ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు దివంగత వైఎస్.రాజారెడ్డి. 1925 సంవత్సరంలో వెంకటరెడ్డి, మంగమ్మ దంపతులకు వైఎస్.రాజారెడ్డి జన్మించారు. క్రమశిక్షణ గల కార్యకర్తలను తీర్చిదిద్దడంలోనూ, కుమారులు, కుమార్తెలను ఉన్నత స్థానంలో నిలపడంలో



ఆయన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజశేఖర్, కౌన్సిలర్ ఖాదర్ వలీ, కో ఆప్షన్ చంద్రమౌళి, వైసిపి నాయకులు ఓ రసూల్, సోపాల వీర, పద్మనాభ రెడ్డి, వీరారెడ్డి, సంపత్, రవి, మస్తాన్, రవి, తోటంశెట్టి హరి, ఎనుముల కిట్ట, కనక, కోళ్ల భాస్కర్, చెన్నకేశవులు, రమేష్, పాతపాటి రాజేష్, బ్యాటరీ ప్రసాద్, చంద్రమౌళి, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన మంత్రిని కలసిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ సభ్యులు



కడప (కదిలించే వార్త) మే 23: కడప నగర ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి ని రాష్ట్ర కోశాధికారి డా ఐ. శివా నాయక్, కడప జిల్లా అధ్యక్షులు రమావత్ జగన్ రాథోడ్ కలసి వినతి పత్రాన్ని అందించారు. బుధవారం మీ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుక బడిన కులాలైన ఎస్సీ, బీసీ, మైనార్టీ, వారికి ప్రత్యేక రుణాలు మంజూరు చేశారు వారికి నోటిఫికేషన్ ద్వారా వృత్తిపరమైన లోన్లు మంజూరు చేశారు వారి అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ను కేటాయించారు కానీ ఈ కొత్త ప్రభుత్వం వచ్చి సంవత్సరమైనా ఇప్పటివరకు గిరిజనులకు ఎటువంటి బడ్జెట్ను కేటాయించలేదు కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడినటువంటి మైదాన ప్రాంతమైన రాయలసీమ గిరిజన వాసులు పూర్తిగా అభివృద్ధికి నోచక వెనుకబడి ఉన్నారు. ఉద్యోగాలు, ఉపాధి లేక వలసలు వెళ్లిపోతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి దృష్టికి తీసుకెళ్లి గిరిజనులకు ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి వారి అభివృద్ధికి సహకరించాలని గిరిజన ప్రాంతాల ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యలు నీటి సమస్యలు రోడ్ల సమస్యలు అన్నిటిని పూర్తిగా పరిశీలించి న్యాయం చేయవలసిందిగా గిరిజన శాఖ మంత్రికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ సభ్యులు పాల్గొని విన్నవించారు. వీటిని స్పందించిన గిరిజన మంత్రి త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా గిరిజనులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ బోర్డు నిర్ణయం మేరకే సీఎస్ఐ బాయ్స్ హాస్టల్ గదుల కూల్చివేత




కడప (కదిలించే వార్త) మే 23: సి ఎస్ ఐ రాయలసీమ డయాసిస్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ నిర్ణయం మేరకే సీఎస్ఐ బాయ్స్ హాస్టల్ పాత గదులను కూల్చివేయడం జరిగిందని సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ వైస్ చైర్మన్ రెవరెండ్ యు. సాల్మన్, సెక్రటరీ రెవరెండ్ సి.సాల్మన్, అసిస్టెంట్ సెక్రటరీ డాక్టర్ పీఎస్. వినయ్ కుమార్ వెల్లడించారు. సిఎస్ ఐ రాయలసీమ డయాసిస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సి ఎస్ ఐ హాస్టల్ గదులలో షర్మిల అనే మహిళ హైస్కూల్ నడుపుకునేందుకు తాము ఎటువంటి లీజుకు ఇవ్వలేదని, అగ్రిమెంట్ కూడా చేసుకోలేదని తెలిపారు. తాము గతంలో న్యూ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారికి చ లీజుకు ఇచ్చామని, వారి లీజు కూడా పూర్తి అయిన పిదప ఆ గదులను తమకు అప్పగించి వెళ్లిపోయారన్నారు. ఆ క్రమంలో వారు తమకు తెలియకుండా షర్మిల అనే మహిళతో సబ్ లీజ్ ఒప్పందం కుదుర్చుకున్నా రన్నారు. ఈ విషయం తమకు తెలిసి బాయ్స్ హాస్టల్ గదులు శిధిలావస్థకు చేరుకున్నాయని,భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదం జరగకూడదనే గదులను కూల్చే ప్రయత్నం చేశామన్నారు. షర్మిల అనే మహిళ కోరిక మేరకు ఒక సంవత్సరం కాలం పాటు విద్యాసంస్థలను నడుపుకునేందుకు అంగీకరించామన్నారు. తరువాత మూడు సంవత్సరాలు ఆపుతున్న ఖాళీ చేయకుండా ఇబ్బందులు పెడుతుందన్నారు. శిధిలావస్థకు చేరుకున్న గదులు కూలిపోతే విద్యార్థులకు ప్రాణహాని జరుగుతుందన్న గదులను తొలగించాలన్న రాయలసీమ డయాసిస్ సెంట్రల్ బోర్డ్ తీర్మానం మేరకు సి ఎస్ ఐ బాయ్స్ హాస్టల్ గదులను కూల్చడం జరిగిందన్నారు అంతేగాని దీనిలో సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ పీఠాధిపతి ఐజాక్ వరప్రసాద్, ఆయన కుమారుడు పాత్ర లేదన్నారు. వారిపై అవాస్తవాలు చిత్రీకరించి తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ డయాసిస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతం కొరకు పెద్ద దర్గాలో ప్రార్ధనలు

### టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య



కడప (కదిలించే వార్త) మే 23: ఆంధ్రుల అభిమాన కథనాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు పుట్టినరోజును మహానాడు అనే కార్యక్రమ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ వస్తున్నారు. ఆ సందర్భంగా దాదాపు 43 సంవత్సరాలు తర్వాత కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పబ్బాపురం నందు 27, 28, 29 తేదీలలో మహానాడు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం నా కడప నగరంలో ఎంతో చరిత్ర కలిగి ఉన్న పెద్ద దర్గా నందు తెలుగుదేశం నగర టిడిపిఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఫాతిహా ప్రార్థన చేసినా రు, అనంతరం ఆయన మాట్లాడుతూ కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంకు ఎటువంటి ఆటంకం లేకుండా విజయవంతం కావాలని అలాగే మహానాడుతో మన కడప జిల్లా కమలాపురం యొక్క పేర్లను అన్ని రాష్ట్రాలలో వినిపించలా తెలుగుదేశం పార్టీ అభిమానులు నందమూరి వంశ అభిమానులు పాల్గొని విజయవంతం చెయ్యాలని ఆయన దర్గాలో ప్రత్యేకంగా ప్రార్థనా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక కార్యనిర్వాహక కార్యదర్శి అబ్దుల్ రాయల్ కరీముల్లా, పార్టీ అభిమాను లు పాల్గొన్నారు.

## సర్వేనెంబర్ 139/1 సబ్ డివిజన్ 1145, 1146 లోని భూమి మాదే.

### మా భూమిలో ఈ ఏడాది పంటలు పండిస్తాం.

### ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి




కడప (కదిలించే వార్త) మే 23: కడప చిన్నచౌకు వాటర్ గండి పొలంలోని సర్వేనెంబర్ 139/1 సబ్ డివిజన్ 1145, 1146 లోని భూమి మాదేనని, మా భూమిని మేమే సాగు చేసుకుంటామని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అర్హులైన పాత కడప దళిత రైతులతో కలసి పొలంలో పనిచేయుటకు పొలం బాట పట్టారు. పొలం బాట చేపట్టిన ప్రారంభంలోనే చిన్నచౌక్ పోలీసులు ఎస్సై రవికుమార్ సమస్యను పరిష్కరిస్తామని, పొలం బాట నిలుపుదల చేయాలని ఆయన తన పోలీసులతో వచ్చే చర్చలు జరిపారు.అర్హులైన దళిత పేద రైతులకు గత కొన్ని ఏళ్లుగా జరుగుతున్న అన్యాయాన్ని రవిశంకర్ రెడ్డి పోలీసులకు వివరించారు, భూములకు సంబంధించిన పత్రాలను ఎస్సై రవికుమార్ పరిశీలించారు. రికార్డులన్నీ దళిత రైతులవె అని ఎస్సై వెల్లడించారు, పాత కడప దళిత రైతులను అడ్డుకుంటున్న వారిపై చర్యలు చేపడతామని వారితో చర్చలు జరుపుతామని, అంతవరకు మీరు చేపట్టిన పొలం బాట ర్యాలీని నిలుపుదల చేయాలని మన కోరారు, దళితుల భూమి వారికి చెందే విధంగా వారికి వెన్నదనగా మేము ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. పాత కడప దళితుల భూమి వారికే చెందుతే ధర్నాలు ర్యాలీలు పొలం బాటను తాత్కాలికంగా విరమిస్తున్నామని, చర్చలలో మాకు న్యాయం జరగకపోతే ఈ ఉద్యమం మరింత అద్భుతం చేస్తామని రవిశంకర్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో అర్హులైన పాత కడప దళిత రైతుల కుటుంబాలు, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్,మడగలం ప్రసాద్, రాయలసీమ మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు తస్లిమ్, లక్ష్మీదేవి విజయ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల టింబర్ డిపో అధినేత కంచి గోపికృష్ణ జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదాన




కడప (కదిలించే వార్త) మే 23: కడప నగరం శంకరాపురం చెందిన తిరుమల టింబర్ డిపో అధినేత కంచి గోపికృష్ణ జన్మదిన సందర్భంగా శుక్రవారం కడప జిల్లా పరిషత్ ఆవరణంలోని ప్రేమాలయ, పట్టణ నిరాశయుల వసతి గృహంలోని నిరాశలకు శ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి వృద్ధులకు కేకులు పంపిణీ నిర్వహించి తిరుమల టింబర్ డిపో అధినేత కంచి గోపికృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మంచి మనసున్న మనిషి మా శ్రేయోభిలాషి తిరుమల టింబర్ డిపో అధినేత కంచి గోపికృష్ణ జన్మదిన వేడుకలను శుక్రవారం జడ్పీ కాంపౌండ్ లో గల ప్రేమాలయ, నిరాశయుల వసతి గృహంలోని అనాధ వృద్ధుల నడుమున జరుపుకోవడం వారికి అన్నదాన కార్యక్రమము నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. మంచి కార్యక్రమాలకు మంచి మనసుతో స్పందించి సాయం అందించే గొప్ప మనసు ఉన్న వ్యక్తి తిరుమల టింబర్ డిపో అధినేత కంచి గోపికృష్ణ ఆ భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతుని ఆశీస్సులతో పాటు మీలాంటి పెద్దల ఆశీస్సులు కూడా ఉండాలని కోరుకుంటూ, అన్నదాన కార్యక్రమానికి సహకరించిన తిరుమల టింబర్ డిపో అధినేత కంచి గోపికృష్ణ సోదరుడు శ్రీ సూర్య డెవలపర్స్ అధినేత (హైదరాబాద్ ) కంచి సురేంద్రనాథ్ (సూరి) కి వసతి గృహ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమాలయ నిరాశయుల వసతి గృహ నిర్వాకులు శ్రీనివాసులరెడ్డి, శ్రీ సాయి యువజన సేవా సంఘం సభ్యులు శివప్రసాద్ రెడ్డి, శంకరాపురం పెయ్యాల అశోక్ కుమార్, వల్లి భాష (బొమ్మన్) , ప్రసాద్ నాయుడు, ఖాదర్ భాష,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్ ను కలిసిన యువనేత కోనేటి సుమన్.

### సత్యవేడు రాజకీయాలపై జిల్లా టిడిపి అధ్యక్షునితో సుమన్ సమాలోచన.



సత్యవేడు (కదిలించే వార్త) మే 23: సత్యవేడు నియోజకవర్గ తాజా రాజకీయ పరిస్థితులపై యువనేత, నారాయణవనం జడ్పిటిసి సభ్యులు కోనేటి సుమన్ కుమార్ తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ శ్రీ నరసింహ యాదవ్ గారిని కలుసుకొని సమాలోచన చేశారు.శుక్రవారం ఉదయం తిరుపతిలోనే టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ స్వగృహానికి జడ్పిటిసి సభ్యులు కోనేటి సుమన్ కుమార్ చేరుకొని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నరసింహ యాదవ్ ను సుమన్ కుమార్ శాలువా తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## జనసేన ఆధ్వర్యంలో వరదయ్యపాలెం మండలం నూతన తహాశీల్దార్‌కు ఘన సత్కారం.



వరదయ్యపాలెం (కదిలించే వార్త) మే 23: తిరుపతి జిల్లా,వరదయ్యపాలెం మండలానికి ఇటీవల భాధ్యతలు స్వీకరించిన నూతన తహాశీల్దార్ సుధీర్ రెడ్డి ని జనసేన మండల అధ్యక్షుడు చిరంజీవి యాదవ ఆధ్వర్యంలో ఘన సత్కరించారు.ఈ సందర్భంగా స్థానిక జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. జనసేన నేతలు నూతన తహాశీల్దార్ సుధీర్ రెడ్డిని ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ప్రజలకు న్యాయం చేయడంలో ఆయన నిష్పక్షపాతంగా పనిచేయాలని,మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.తహాశీల్దార్ సుధీర్ రెడ్డి స్పందిస్తూ, "ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే నా ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాను అన్నారు. సమర్థవంతంగా పనిచేస్తాను" అని హామీ ఇచ్చారు.జనసేన పార్టీ ఈ కార్యక్రమాన్ని ప్రజలలో ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం పెంపొందించేందుకు తీసుకువచ్చిందని పార్టీ కార్యకర్తలు పేర్కొన్నారు.

## లిక్కర్ స్కాంకి సంబంధించిన మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు సరికాదు

### ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



కడప (కదిలించే వార్త) మే 23: రాష్ట్ర పరిస్థితి, లిక్కర్ స్కాం కి సంబంధించి మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి సరికాదని మండిపడ్డారు. శుక్రవారం ఈ సందర్భంగా కడపలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పై అసత్యాలు రాసే మీ టీవీ, మీ పేపర్ రెండూ మహా మోసపూరితమన్నారు. జగన్ గత ఐదేళ్లలో చేసిన అప్పుల కారణంగానే ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితికి అద్దం పడుతోంది అని అన్నారు. అయినా.. బిజెపి సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టిందన్నారు. జగన్ జైలుకెళ్లడం, చిప్పకూడు తినడం తప్పదని, వైసిపి కనుమరుగయ్యే పరిస్థితి రాక మానదని ఆదినారాయణరెడ్డి అన్నారు. లిక్కర్ కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జైలు కెళ్ళడం ఖాయమన్నారు. జైలుకెళ్లడం తప్పదని తెలిసే జగన్ నిత్యం మీడియా ద్వారా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని మండి పడ్డారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, బత్తల పవన్ కుమార్, లక్ష్మణ్, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్ ను త్వరలో వినియోగంలోకి తెస్తాం

### సిఇఓ మాధవి లతా



వేంపల్లె ..(కదిలించే వార్త) మే 23: వేంపల్లెలో నూతనంగా నిర్మించిన రైతు బజార్ ను త్వరలో వినియోగంలోకి తెస్తామని ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి (సిఇఓ) మాధవి లతా పేర్కొన్నారు. వేంపల్లెలో గత పాలనలో నిర్మించి వదలి వేసిన రైతు బజార్ ను వినియోగంలోకి తేవాలని జడ్పీ పాలక మండలి సమావేశంలో కలెక్టర్ దృష్టికి జడ్పీటిసి రవికుమార్ రెడ్డి తీసుకొని రావడంతో పాటు పత్రికల్లో కథనాలు రావడం జరిగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం నిరుపయోగంగా ఉన్న రైతు బజార్ ను ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి మాధవి లతా పరిశీలించారు. అలాగే రైతు బజార్ వినియోగంలోకి తీసుకొని రావడానికి ఉన్న సమస్యలను సంబంధిత మార్కెటింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో గత వైసిపి ప్రభుత్వ పాలనలో వేంపల్లెలో రూ 1.20 కోట్లతో నిర్మించడం జరిగిందని చెప్పారు. దళారుల వద్ద రైతులు మోసపోకుండా ఉండేందుకు రైతు బజార్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వినియోగదారులకు కూడా తక్కువ ధరలకు నాణ్యమైన కూరగాయలు రైతు బజార్లలో అందుబాటులో ఉంటాయాని చెప్పారు. వేంపల్లెలో నిర్మించిన రైతు బజార్ వినియోగం లోకి రాలేదని ఫిర్యాదు రావడం వలన రైతు బజార్ ను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. వేంపల్లెలో నిర్మించిన రైతు బజార్ లో ఉన్న స్టాల్స్ అన్ని చాలా చక్కగా ఉన్నట్లు చెప్పారు. రైతు బజార్ ను వినాయోగంలోకి తెచ్చేందుకు జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 125 రైతు బజార్ లు ఉన్నట్లు చెప్పారు. రైతు బజార్ లో ఉన్న స్టాల్స్ ను రైతులకు ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. ఈమె వెంట రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ బత్తల రుచితతో పాటు మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి.

### సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య




తొండూరు (కదిలించే వార్త) మే 23: పులివెందుల సబ్ యూనిట్ పరిధిలోని సంతకొవ్వూరు గ్రామంలో "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమము యొక్క భాగంగా ఇంటింటా ఫీవర్ సర్వే మరియు లార్వా సర్వే నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో దోమ కాటు వల్ల సంభవించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నీటి నిల్వలను తొలగించడంతో పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనే సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం, ఆరోగ్య కార్యకర్తలు రమణయ్య, సునీత మరియు ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, శారదా తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభయాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### హిందూ జేఏసీ నాయకులు



పులివెందుల(కదిలించే వార్త) మే 23: గురువారం హనుమాన్ జయంతి నీ పురస్కరించుకొని జరిగిన హనుమాన్ శోభాయాత్ర విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, ఉపాధ్యాయ సంఘ నాయకులకు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాల వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని హిందూ జేఏసీ నాయకులు గజ్జల ఆదినారాయణ రెడ్డి, రవికుమార్, చెన్నూరు కార్తీక్, ప్రేమ్ రెడ్డి, మహేంద్ర, నవీన్,అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీ దిగ్విజయంగా కొనసాగిందని వారన్నారు. ఈ ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ర్యాలీని నిర్వహించారని వారన్నారు. ఈ ర్యాలీ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. హిందువుల ఐక్యతను గురువారం జరిగిన ర్యాలీలో చాటడం జరిగిందన్నారు. ఎన్నడూ లేని విధంగా వేల మంది భక్తులు శోభాయాత్రలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంకా ముందు ముందు జరగబోయే పండుగలు రెట్టింపు ఉత్సాహంతో హిందువులు కదం తొక్కాలన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఈ ర్యాలీని విజయవంతం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## చంద్రబాబు సార్

### నూర్ భాషా సంఘీయులకు ఇచ్చిన హామీ నెరవేర్చేది ఎన్నడూ ?

### రాష్ట్ర నూర్ భాషా సంక్షేమ సంఘం అధ్యక్షుడు రసూల్



పులివెందుల(కదిలించే వార్త) మే 23: ఎన్నికలకు ముందు నూరు బాషా సంఘీయులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారు అని రాష్ట్ర నూర్ భాషా సంక్షేమ సంఘము అధ్యక్షుడు,ఉమ్మడి కడప జిల్లా నూర్ భాషా సంఘీయులు ఓతూరు రసూల్, ఫక్రుద్దీన్ లు ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు నాయుడు కడప పట్టణములో నూర్ భాషా సంఘీయులకు మా ప్రభుత్వము వచ్చిన వెంటనే వంద కోట్లు,3 ఎమ్.యల్.సి, నామినేటెడ్ చైర్మెన్లు, వివిధ మార్కెట్ యార్డు చైర్మెన్ లు ఇస్తామని హామి ఇవ్వడం జరిగిందని,కాని తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సర కాలము అవుతున్న నిధులు కేటాయించలేదని,పదవులు కూడా ఇవ్వకుండా నూర్ భాషా సంఘీయులకు మోసం చేశారన్నారు. 25 లక్షల 82, 000 మంది నూరు బాషా సంఘీయులతో ఓట్లు వేయించుకొని పదవులు అనుభవిస్తున్నారే తప్ప నూర్ భాషా సంఘీయులకు ప్రభుత్వం చేసింది శూన్యమన్నారు. నూర్ భాషా సంఘీలకు ఇచ్చిన హామీల లో భాగంగా ఈ 27 వ తేదీ లోపు 100 కోట్ల రూపాయలు, పదవులు నూర్ భాషా సంఘీయులకు కేటాయించాలని, లేనిపక్షంలో వైయస్ఆర్ పార్టీ, నూర్ భాషా సంఘము అధ్వర్యంలో విజయవాడలో ఆర్.టి.సి బస్టాండు వద్దనున్న వైయస్ఆర్ విగ్రహం దగ్గర రిలే దీక్షకు లు చేపడతామని ఆయన తెలిపారు.

## పరిష్కారం కానీ సమస్యలు తెలుసుకునేందుకే విద్యుత్ లోక్ అదాలత్

### మీ సమస్యను మా సమస్య గా భావించి తప్పకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం

### విద్యుత్తు శాఖ కార్య నిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి




పులివెందుల :(కదిలించే వార్త) మే 23: పులివెందుల నియోజకవర్గం లో ఎన్నో సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కారం వాటిని తెలుసుకునేందుకే విద్యుత్ ఆదాలతు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం అంబకపల్లె రోడ్డు లోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ కళావేదికలో విద్యుత్ లో అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్పర్సన్ శ్రీనివాస్ ఆంజనేయమూర్తి రిటైర్ జడ్జి ఆర్థిక సభ్యులు రామ్మోహన్ రావు సాంకేతిక సభ్యులు ఎస్ఎల్ అంజన్ కుమార్ స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ లో లోక్ అదాలత్ ఇద్దరు వినియోగదారులు తమ సమస్యలను తీసుకురావడం జరిగిందన్నారు. ఒక రైతు అడిషనల్ లోడ్ కోసం2001లో దరఖాస్తు చేసిన ఇప్పటివరకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వలేదు మా సమస్యను పరిష్కరించలేదని వారి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మరొక వ్యక్తి 2021లో విద్యుత్ బిల్లులు అధికంగా రావడం జరిగిందని లోకదాలతో పరిష్కరించాలని తమ సమస్యలు విన్నవించారు. దీనికి అధికారులు స్పందించి విద్యుత్ వినియోగదారులు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా సమ్మె అధికారులకు సూచించారు. మీ సమస్యను మా సమస్యగా భావించి తప్పకుండా తగు న్యాయం చేస్తామని వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీలు గురు మోహన్ రెడ్డి,నాగేంద్ర, ఏఈలు జగదీశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు పనిముట్లు అందజేసిన 65 వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలపాక అశోక్



వరంగల్ (కదిలించే వార్త) మే 23: గ్రేటర్ వరంగల్ పరిధిలోని దేశాయిపేట టోల్ ప్లాజా సమీపంలో నేషనల్ హైవే రోడ్డు ఇరువైపులా దట్టమైన ముళ్ల పొదలు పెరిగి వాహనాలు ఢీ కొని ప్రమాదాలు జరుగుతున్న విషయం గమనించిన 65 వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలపాక అశోక్ తన సొంత ఖర్చులతో మున్సిపల్ జవాను రాజు,మున్సిపల్ కార్మికులకు పనిముట్లు గొడ్డళ్లు పంపిణీ చేశారు. అనంతరం టోల్ గేట్ మెయింటెనెన్స్ ఆఫీసర్ వంశీ కలిసి యాక్సిడెంట్లు కాకుండా చర్యలు తీసుకోవాలని కోరగా రోడ్డుకు ఇరువైపులా బ్యారి కేట్లు రెండు మూడు రోజులలో పై అధికారులతో మాట్లాడి చేస్తానన్నారు. ఇట్టి కార్యక్రమంలో 65 వ డివిజన్ యూత్ నాయకులు. గద్దల రాకేష్, జవాన్ రాజు మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

## శాంభవి మెడికల్స్ ప్రారంభం...




కడప (కదిలించే వార్త) మే 23: శాంభవి మెడికల్స్ ను శుక్రవారం ప్రారంభించినట్లు శాంభవి మెడికల్స్ యజమాని సింగం చంద్రబాబు రెడ్డి తెలిపారు. నగరంలోని వై జంక్షన్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శాంభవి మెడికల్స్ యజమాని సింగం చంద్రబాబు రెడ్డి మాట్లాడుతూ మా వద్ద మెడికల్ విభాగంలో 16 సంవత్సరాల అనుభవం నగరంలో ఇది నాలుగో బ్రాంచ్ అని ఆయన అన్నారు. షుగర్ బీపీ థైరాయిడ్ ఆల్ సర్కిల్ ఐటమ్స్ పై బేబీ మెడికల్స్ పై 20 శాతం డిస్కౌంటు అందించడం జరుగుతుందన్నారు. సర్జికల్ మెడికల్స్ పైన 50 శాతం డిస్కౌంట్ అందిస్తామన్నారు. ప్రతి ఆదివారం డయాబెటిస్ క్యాంప్ ను ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు. క్యాంపులో డయాబెటిస్ రోగులకు ఉచితంగా చెకప్ లను నిర్వహిస్తామన్నారు.అంతేకాకుండా వెయిట్ చెకింగ్ బిపి చెకింగులు పూర్తి ఉచితంగా శాంభవి మెడికల్స్ నందు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సింగం సులోచన, సింగం హర్షిత, యశ్విత రెడ్డి ,లక్ష్మీలోహిత జి నాగరాజు, సాయికుమార్ రెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

### అధునాతన పద్ధతుల ద్వారా

## డెంటల్ వైద్యాన్ని అందిస్తాం..

డా. ఉదయ రేఖ (ఎం డి ఎస్).. డా. నవీన్ కుమార్




కడప (కదిలించే వార్త) మే 23: అధునాతన పద్ధతుల ద్వారా నవీన్ డెంటల్ కేర్ నందు ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామని డా. ఉదయ రేఖ తెలిపారు. నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం నందు నూతనంగా ఏర్పాటు చేసిన నవీన్ డెంటల్ క్లినిక్ ఇంప్లాంట్ సెంటర్ ను శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ ఉదయ రేఖ మాట్లాడుతూ. మా నవీన్ డెంటల్ ఆసుపత్రి నందు పిప్పిపళ్ళకు సిమెంట్ పెట్టడం, రూట్ కెనాల్ చికిత్సను చేస్తామన్నారు. ఇంప్లాంట్ ద్వారా ఫిక్స్ ,కృత్రిమ దంతాలను అమర్చుతామని, ఎత్తు వంకర పళ్ళు, పళ్ళ మధ్య సందులు క్లిప్స్, అలైనర్లు వంటి ఆధునిక చికిత్సతో సరి చేస్తామన్నారు. శస్త్ర చికిత్స ద్వారా జ్ఞాన దంతాలను తొలగించబడునున్నారు. విరిగిన దవడ ఎముకలను శస్త్ర చికిత్స ద్వారా సరి చేస్తామన్నారు. చిగుళ్ల సమస్యలకు ఫ్లాప్ సర్జరీ మరియు రేజర్ లేజర్ ట్రీట్మెంట్ చేయబడును. జిర్కోనియా ఫిక్స్ పళ్ళు కట్టబడును. చిన్నపిల్లలకు అన్ని రకముల దంత చికిత్సలు అందుబాటులో కలవు, టూత్ వైటనింగ్ మరియు స్మైల్ డిజైనింగ్ చేయబడును డెంటల్ ఎక్సరే సౌకర్యం కూడా కలదు. ఈ చికిత్సలన్ని సరసమైన ధరలకే జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని డాక్టర్ ఉదయరేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోజా (ఈ ఎన్ టి) పద్మశ్రీ, ఓబయ్య, దొంతు రమణయ్య, దొంతు బాలాజీ, దొంతు హరి లతోపాటు స్నేహితులు, బంధువులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్ స్టేషన్ పనులను పరిశీలించిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



వరంగల్ (కదిలించే వార్త) మే 23: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని జాన్ పాక లో జరుగుతున్న ఇన్నర్ రింగ్ రోడ్, కల్వర్టు పనులను పరిశీలించిన అనంతరం వరంగల్ పట్టణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన బస్ స్టేషన్ పనులను, పరిసరాలను పరిశీలించి, వర్షాకాలం సమీపిస్తుండటంతో పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు.

## ఘనంగా వైయస్ రాజారెడ్డి వర్ధంతి



పులివెందుల అర్బన్:(కదిలించే వార్త) మే 23: దివంగత నాయకుడు వైఎస్ఆర్ తండ్రి వైయస్ రాజారెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ జయమ్మ రాజారెడ్డి సమాధుల వద్ద వైయస్ విజయమ్మ, దివంగత జార్జి రెడ్డి సతీమణి వైయస్ భారతమ్మ, వైయస్సార్ సోదరుడు సుధీర్ రెడ్డి, వైఎస్ వివేకానందారెడ్డి సతీమణి సౌభాగ్యమ్మ, వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ ప్రతాపరెడ్డి ఇతర కుటుంబ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పులివెందుల చరిత్రలో పెద్దాయనది ఒక ప్రత్యేకత కలిగిన వ్యక్తి అని తమ కుటుంబాన్ని నమ్ముకున్న వారికి అండగా నిలిచే వారు. కరవు పరిస్థితుల్లోనూ ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు దివంగత వైఎస్.రాజారెడ్డి. 1925 సంవత్సరంలో వెంకటరెడ్డి, మంగమ్మ దంపతులకు వైఎస్.రాజారెడ్డి జన్మించారు. క్రమశిక్షణ గల కార్యకర్తలను తీర్చిదిద్దడంలోనూ, కుమారులు, కుమార్తెలను ఉన్నత స్థానంలో నిలపడంలో ఆయన పాత్ర ఎనలేనిదని కొనియాడారు ఈ కార్యక్రమంలో వైఎస్ కుటుంబ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## తీవ్రవాదం అంతమొందాలి

ప్రపంచ శాంతి వర్ధిల్లాలి



నల్లబెల్లి (కదిలించే వార్త) మే 23: ప్రపంచ దేశాలను పట్టి పిడిస్తున్న తీవ్రవాదం అంతమొందించాలని. అదేవిధంగా ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కోరుతూ అఖిలభారత హనుమాన్ ప్రచార రాష్ట్ర అధ్యక్షుడు. శ్రీరామ ధర్మ ప్రచారకుడు గాదెపాక రాములు స్వామి మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అఖండ దీపాన్ని వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిన్న మొన్నటి వరకు మన దేశంపై ఉగ్రవాదులు దాడులు నిర్వహించి అమాయకులైన ప్రజలను పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి తీవ్రవాదాన్ని ప్రోత్సహించే ఎంతటి వారినైనా భగవంతుడు క్షమించడని వారికి అంతకంటే ఎక్కువ నష్టం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రార్థించే చేతుల కన్నా తోటి వారికి సేవ చేసే భాగ్యం మిన్న అనే సూక్తితో ఒకరినొకరు సేవ. స్నేహభావంతో భావంతో మెలిగినప్పుడే ప్రపంచ శాంతి వర్ధిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అనే భావన ప్రతి మనిషిలోని ఉన్నప్పుడే ప్రపంచంలోని అన్ని దేశాలు అభివృద్ధితోపాటు సుఖసంతోషాలతో ఉంటాయని ఆయన తెలిపారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాధ్యతగా సమాజంలోని గౌరవింపబడే విధంగా ఉన్నత స్థానాల్లో నిలబడాలని ఆయన కోరారు. దీనికోసం స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండ జ్యోతిని వెలిగించానని ఆయన తెలిపారు.

# కడప ఉక్కు పరిశ్రమను పై మహానాడులో స్పష్టమైన వైఖరిని తెలియజేయాలి.

కడప బెంగళూరు రైల్వే పనులను పూర్తి చేయాలి :

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణరెడ్డి



కడప (కదిలించే వార్త) మే 23: విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు నిర్లక్ష్యనికి గురవుతుందని, అదేవిధంగా కడప బెంగుళూరు రైల్వే పనులు ముందుకు సాగకపోవడం దారుణమని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కడప జిల్లాలో ప్రభుత్వ రంగంలో భారీ ఉక్కు పరిశ్రమ నిర్మాణము మరియు బెంగళూరు కడప రైల్వే పనులు అమరావతి వరకు పొడగించాలని కోరుతూ కడప నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డప్ప గారి మాధవ రెడ్డి గారికి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, మరియు తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటు అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర విభజన సందర్భముగా పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన విభజన హామీలను మాత్రం అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న కూడా రాష్ట్ర ప్రయోజనాలకోసం ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం దారుణమన్నారు. రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి కొలమానకంగా ఉన్న కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై ఈ ప్రాంత వాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారు తెలిపారు. ఒకవైపు చదువుకున్న యువకులు కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అయితే ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని వారు తెలిపారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే ప్రత్యేక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి దొరికే అవకాశం ఉందన్నారు. రాయలసీమ ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉపాధి కావాలన్న కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటే ఏకైక మార్గం అని వారు అన్నారు. అలాంటి కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన నాయకులు ఎన్నికల అనంతరం కడప ఉక్కు పై స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి కడప ఉక్కు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకురావాలన్నారు. అలాగే కడప బెంగుళూరు రైల్వే పనులు పూర్తి చేయడంతో పాటు రైల్వే లైన్ ను అమరావతి వరకు పొడగించాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సగిలి గుర్రప్ప, శ్రీనివాసులు, జయవర్ధన్, కృష్ణ, డబ్ల్యూ రాము, రసూల్,గోపి, నాగేంద్ర, జగదీశ్, నాగరాజు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపి కడియం కావ్య , ఎమ్మెల్యే రేవూరి

రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి.

హనుమకొండ జిల్లా పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, భవన నిర్మాణానికి శంకుస్థాపన.

కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు.





పరకాల (కదిలించే వార్త) మే 23: రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నిర్మాణ పనులను ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వైద్యులుగా తమకు రక్తం విలువ తెలుసునని అన్నారు. తాను బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో వైద్యురాలిగా పనిచేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర గవర్నర్ సూచించారని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు జిల్లాలలో రెండు జిల్లాలు హనుమకొండ, వరంగల్ లలో రెడ్ క్రాస్ సొసైటీలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా భూపాలపల్లి, జనగామ జిల్లాలలో కూడా వీటిని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. థలసేమియా బాధితులకు ఎప్పటికప్పుడు రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. థలసేమియా భారీన పడిన చిన్నారులకు అప్పుడప్పుడు రక్తం లభించకపోవడంతో హైదరాబాద్ కు వెళ్తుంటారని పేర్కొన్నారు. అట్లాంటి వారందరికీ రెడ్ క్రాస్ ద్వారా సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ కి ప్రజా ప్రతినిధులుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రెండు రోజుల క్రితం ఇక్కడ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డిజబులిటీ సెంటర్ తో పాటు థలసేమియా సెంటర్ను ఏర్పాటు చేయాలని తనకు వినతి పత్రాన్ని అందించారని పేర్కొన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఢిల్లీ కి వచ్చినట్లయితే హెల్త్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి వాటి ఏర్పాటుకు కృషి చేస్త అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కొత్త తరహా సేవలకు కృషి చేయాలని, ఇందులో భాగంగా మేనుస్ట్రువల్ హైజిన్ తో పాటు కౌమార దశ బాలికలకు రక్తహీనత ఏర్పడుతుంది కాబట్టి ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ పెరగడానికి ఐరన్ మాత్రలను అందించాలన్నారు. మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని సూచించారు. చిన్నచిన్న కేంద్రాలలో ముందుగా ఈ సేవలను ప్రారంభించాలన్నారు. ఇలాంటివి చేపట్టినట్లయితే రెడ్ క్రాస్ సేవలు పెరిగినట్లు అవుతాయని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి పట్ల అవగాహన కల్పించాలని కోరారు. డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించాలని కోరుతున్నట్లు తెలిపారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రతి ఊరి చివరి వరకు చేరతాయన్నారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా సమాజాన్ని ఆదుకున్న వారవుతారని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులు రక్తదానం చేయ వచ్చునని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించి అవసరార్థులకు అందజేయాలన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో రక్త నిల్వలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ : పరకాల పట్టణంలో కోటిన్నర నిధులతో ఆధునిక వసతులతో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సేవా భావంతో రెడ్ క్రాస్ సొసైటీ ముందుకెళ్తుందని చెప్పున్నారు. పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఆపద సమయంలో ఆదుకునే సొసైటీగా రెడ్ క్రాస్ కు ప్రజలలో మంచి పేరు ఉందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రాణ దాతలుగా నిలిచిన వారవుతారని అన్నారు. పరకాల చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో అత్యవసర పరిస్థితులలో ఉన్నవారికి రక్త నిధి కేంద్రం అందుబాటులోకి వస్తుందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక స్పృహ కల్పించే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు. సమాజానికి మన వంతు బాధ్యతగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. రక్తదానంపై అపోహాలు వద్దని సూచించారు. ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన ఆరోగ్యం మరింత మెరుగవుతుందన్నారు. రక్తదానం పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. రక్తదానం చేయడం వలన ప్రాణ దాతలుగా నిలుస్తామన్నారు. రక్తదానం చేయడంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. పరకాలలో ఏర్పాటుచేస్తున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను, అభివృద్ధి చేసేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని సొసైటీకి హామీ ఇచ్చారు. గ్రామాలలో గుడుంబా, డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని, నిర్మూలనకు చైతన్యం తీసుకురావాలన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ: రాష్ట్ర గవర్నర్ నుండి బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటుకు లేఖ అందిందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీకి రాష్ట్ర గవర్నర్ చైర్మన్ గా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా బ్లడ్ బ్యాంక్ ఉండాలని లేఖ వచ్చిందన్నారు. హనుమకొండ జిల్లాలో హనుమకొండ తో పాటు రెండో బ్లడ్ బ్యాంకు పరకాలలో ప్రారంభం చేసుకున్నామని అన్నారు. రెడ్ క్రాస్ లాంటి సొసైటీల ద్వారా రక్తదాన శిబిరాల నిర్వహణతో రక్త నిధికి చేరుతుందని అన్నారు. పరకాలలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలతో పాటు భూపాలపల్లి వరకు ఉపయోగపడుతుందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ పరకాల సివిల్ ఆసుపత్రికి అనుసంధానమై ఉంటుందన్నారు. ఈ సెంటర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజానికి ఉత్తమ సేవలను అందించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, సిహెచ్సి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్, హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, ప్రతినిధులు బొమ్మినేని పాపిరెడ్డి, ఇ.వి.శ్రీనివాసరావు, డాక్టర్ సంధ్యారాణి, వేణుగోపాల్, డాక్టర్ శేషు మాధవ్, రమణారెడ్డి, ఇతర సభ్యులతో పాటు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత అర్షం అశోక్ ను సన్మానించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



వరంగల్ (కదిలించే వార్త) మే 23: గత నెలలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని కందిబండ (నీరుకుళ్ళ)గ్రామానికి చెందిన టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ కి దళిత రత్న అవార్డు వచ్చిన సందర్భంగా శుక్రవారం హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అశోక్ ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ అశోక్ కి దళిత రత్న అవార్డు రావడం చాలా సంతోషకరంగా ఉందని ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని మనసారా కోరు కుంటున్నాను అదేవిధంగా పార్టీలో కూడా వివిధ కీలక పదవులు పొందాలని మనసారా అభినందించారు. అవార్డు గ్రహీత అశోక్ మాట్లాడుతూ నాకు సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి మనసారా పాదాభివందనాలు తెలియ జేసుకుంటున్నాను అదేవిధంగా నేను నా దళిత వర్గానికి చెందిన వారికి తోడుగా ఉంటూ అన్ని విధాలుగా వారికి సహాయ సహకారాలు అందిస్తూ వారి యొక్క అభివృద్ధికి తోడ్పడుతానని మనసారా తెలియజేస్తున్నాను అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రేటు కట్టడి చేయాలి

హౌజింగ్ పిడి రవీందర్



పరకాల (కదిలించే వార్త) మే 23: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో లబ్దిదారులకు ఎక్కువ ఖర్చు కాకుండా చూడడానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగు తుందని ఇట్టి ఇండ్ల నిర్మాణంలో ఎక్కువ ఖర్చు కాకుండా కట్టడి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇంటి నిర్మాణం విషయంలో ప్రభుత్వం నియమ నిబంధనల మేరకే నిర్మించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ డీఈ,యంపీడీఓ జిల్లా కలెక్టర్ వరకు పర్యవేక్షణ చేస్తారని డైరక్టర్ హౌజింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా చెక్ చేసి ఏలాంటి అవకతవకలు జరిగినా సంబందిత అధికారుల పై చర్యలు తీసుకుంటారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పరకాల లేబర్ అధికారి జి.వినోద్ కుమార్, హౌజింగ్ ఏఈ ఆకాంక్ష, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అకాల వర్షం అన్నదాత ఆగం

అలసత్వం వహిస్తున్న కొనుగోలు కేంద్రాలు

పట్టించుకోని అధికారులు



ఆత్మకూరు /(కదిలించే వార్త) మే 23: అకాల వర్షం రైతులను కోలుకోలని దెబ్బతీసింది. ఆత్మకూరు మండలంలోని పలుచోట్ల భారీ వర్షం కురవడంతో అన్నదాతకు తీరని నష్టాన్ని కలిగించింది. కొనుగోలు కేంద్రాలలో తీసుకువచ్చి పోసిన ధాన్యం తడిసి ముద్దవ్వడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు ఆరుకాలం శ్రమించి పంటకు ప్రతిఫలం వస్తుందనుకున్న సమయంలోనే ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతుకు తీరని శోకం మిగిలింది మరింత అప్పుల ఊబిలోకి కోరుకు పోయే పరిస్థితి ఎదురేందని రైతులు ఆవేదన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం వల్లే తమ పంట తడిసి ముద్దయిందని కొనుగోలు కేంద్రాల వైపు అధికారులు పర్యవేక్షణ కరువైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.




## నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, (కదిలించే వార్త) మే 23: అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం కళ్యాణదుర్గం డివిజన్ కు సంబంధించి జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్సి/ డిఎల్ఎన్సి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని తొలగించేందుకు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం షెడ్యూల్ చేసుకుని జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి కళ్యాణదుర్గం మండలానికి సంబంధించిన 1 కేసుకు సంబంధించి విచారించి ఆమోదించడం జరిగింది. క్షేత్రస్థాయిలో తహసీల్దార్ లతో ఆర్డీఓ కూర్చొని పనిచేయించాలన్నారు. కలెక్టరేట్లో సెక్షన్ల వారీగా ఈ ఫైల్స్ ఎన్ని పంపించారు, ఎన్ని క్లియర్ చేశారు అనేది తనిఖీ చేయాలని జాయింట్ కలెక్టర్ కి సూచించారు. - ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, తహసీల్దార్ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ, కలెక్టరేట్ ఈ సెక్షన్ డిటి ప్రభంజన్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# కంచి పీఠానికి నవ శకం




ఇష్టప్రాప్త్యనిష్ట పరిహారయోః
అలౌకికముపాయం యో వేదయతి స వేదః...

మంచిని పెంపొందించడానికి, చెడును తొలగించడానికి అలౌకికమైన ఉపాయాన్ని తెలియజేసేది వేదం. వేదాలు భగవత్ప్రాప్తికి సోపానాలైన కర్మలనే కాకుండా... లౌకిక జీవితానికి తోడ్పడే సదాచారమనే ధర్మాన్ని కూడా బోధిస్తున్నాయి. అసలు వేదమంతా ధర్మాన్ని మాత్రమే ఉపదేశిస్తోందంటూ 'వేదోఖిలో ?ధర్మమూలమ్' అని ఋషులు నిర్ణయం చేశారు. అటువంటి వేద జ్ఞానం భారతదేశ సంస్కృతిని, సంప్రదాయాన్ని ప్రభావితం చేసింది. ఈ జాతి ఖ్యాతిని ఇనుమడింపజేసింది. అందుకనే భారతదేశం 'వేదభూమి'గా, 'యోగభూమి'గా, 'కర్మభూమి'గా పిలుపులు అందుకుంటోంది.

## మోక్షపురి... కాంచీపురి

ఈ యుగంలో దేశం నలుమూలలకూ సంచారం చేసి తన ఉపదేశాల ద్వారా, రచనల ద్వారా ధర్మాన్ని వ్యాప్తిచేసిన జగద్గురువు ఆది శంకరులు. జగత్తు ఉన్నన్ని రోజులు ఆయన బోధలు వ్యవహారంలో ఉంటాయి. ఆయన అపురూప సృష్టి... మఠాల స్థాపన. దక్షిణంలో శృంగేరి శారదాపీఠం, తూర్పున జగన్నాథ పూరీలో గోవర్ధన మఠం, పశ్చిమంలో సముద్ర తీరాన ద్వారకలో కాళికా మఠం, ఉత్తరాన బదరీనాథ్ సమీపాన జ్యోషిమఠ్ ఏర్పాటు చేశారు. ఆది శంకరులు తన అవతార సమాప్తి సమయాన... కాంచీపురంలో కామకోఠి పీఠాన్ని నెలకొల్పి, ఆ క్షేత్రంలోనే శివైక్యం చెందారని తెలుస్తున్నది. కాంచీపురి మోక్షపురిగా వెలసింది. కంచి శివ క్షేత్రమూ, విష్ణు క్షేత్రమూ కూడా. కామాక్షీ విగ్రహం బిందు స్థానంగా అనేక ఇతర దేవాలయాలను కూడా ఆది శంకరులు నిర్మింపజేశారు. ఈ మఠాల నిర్వహణ నియమాలన్నీ శ్రీ శంకరులు చెప్పగా సుధన్వుడు రాసుకొని 'మహానుశాసనం' అనే పేరుతో గ్రం?థం తయారు చేశాడు. ఆసక్తి రేకెత్తించే మరొక అంశం మనకు కాచీపురంలోని వరదరాజస్వామి వారి దేవాలయంలో దర్శనమిస్తోంది. 'కుడియాంతన్‌దళం' అనే గ్రామానికి 'శంకరాచార్యపురం', అలాగే 'సురుట్టిల్' అని పేర్లు ఉన్నట్టు అక్కడి శాసనాల అధ్యయనం వెల్లడయిన విషయాన్ని 1919లో ప్రచురితమైన ఒక నివేదిక పేర్కొంది. అలాగే క్రీస్తుశకం 1507 నాటి శ్రీవీరనరసింహదేవ కాలానిదైనరాగి రేకులోని వివరాల ప్రకారం... 'కుడియాంతండలం' అనే ప్రదేశాన్ని అప్పటి పీఠాధిపతి శ్రీ మహదేవ సరస్వతికి ఆనాటి విజయనగర ప్రభువు బహూకరించినట్టు తెలుస్తున్నది. ఆ గ్రామం... సురుట్టిల్‌కు పశ్చిమ దిక్కులో ఉంది. ఇంత ప్రాచీనత ఉన్న ఈ మఠ కార్యక్రమాలు ఇప్పుడు మన దేశంలోనే కాదు... అన్ని ప్రపంచ దేశాలకు విస్తరించాయి. ధార్మిక సేవలు నిర్వహిస్తూ, భక్తులకు మార్గ దర్శనం చేస్తున్నాయి.

## సత్యనారాయణ క్షేత్రం నుంచి సత్యవ్రత క్షేత్రానికి

కాగా... ఈ ఏడాది ఏప్రిల్ 30న, శ్రీ ఆది శంకరుల 2534వ జయంతిని పురస్కరించుకొని... దుడ్డు సత్య వెంకట సూర్య సుబ్రహ్మణ్య గణేశ్ ద్రావిడ్‌కు సన్యాస దీక్షను ప్రస్తుత కంచి పీఠాధిపతి అనుగ్రహిస్తున్నట్టు పీఠం శ్రీకార్యం (కార్యనిర్వహణా?ధికారి) గత నెల 25న ప్రకటించారు. వేదాధ్యయనం, శాస్త్ర పరిచయంలో శిష్య స్వామి అసమాన ప్రతిభ గురించి కూడా ఆయన ఆ ప్రకటనలో వెల్లడించారు. దీక్షా ప్రదానం రోజున చేసిన ఏర్పాట్లు అందరినీ మంత్రముగ్ధుల్ని చేశాయి. దీనికోసం ఎంపిక చేసిన ముహూర్తం అద్వితీయం. గురువు సమక్షంలో... శిష్యస్వామి ఎలాంటి జంకు లేకుండా, పంచభూతాల సాక్షిగా "ఓం సన్యస్తం మయ" అని ప్రకటన చేయగానే... భక్తుల ఆనందాతిశయం మిన్నంటింది. బ్రహ్మచర్యం నుంచి సన్యాస దీక్షకు సిద్ధమైన ఆ బాల 'పెరియవ' (స్వామి) వదనంలో శంకరుల దీక్షను దర్శించినవారికి... ఉత్తమానంద స్థితి అక్కడే సిద్ధించింది. ఈ సందర్భంగా ఒక ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించాలి. వరాలకు వ్రతాలకు సంబంధం ఉంది. అన్నవరంలో శ్రీసత్యనారాయణ వ్రతం చేస్తే వరాలు లభిస్తాయని పేర్కొంటూ, సత్యవ్రతం పాటించకపోతే వచ్చే కష్టాల గురించి వ్రత కథ చెబుతోంది. అలాగే ముక్తికి, సత్యవ్రతానికి ఉన్న విడదీయరాని సంబం??ధాన్ని 'ఛాందోగ్యోపనిషత్తు' వివరించింది. కాంచీపురిలో సత్యవ్రతేశ్వరుడి ఆలయం ఉంది. ఆ ఊరికి 'సత్యవ్రత క్షేత్రం' అనే పేరు ఉంది. శ్రీ కంచి కామకోటి మఠం బిరుదావళిలో... సత్యవ్రత నామాన్ని 'కాంచి దివ్య క్షేత్ర' అని చెప్పడం జరిగింది. మహా సామ్రాజ్యాన్ని ఇచ్చినా కంచి క్షేత్ర వాసులు సత్యాన్ని విడనాడరని నాయనార్లు కీర్తించారు. అన్నవరం సత్యనారాయణ క్షేత్రం నుంచి సత్యవ్రత క్షేత్రమైన కంచికి వచ్చి సన్యాసం స్వీకరించిన శిష్య స్వామి నామం ముందు 'సత్యం' అని చేర్చడం ఎంతో సమంజసంగా ఉంది. అంతేకాదు... 'కచటపాది విధానం'లో 'సత్య' అనే పదం 71ని సూచిస్తుంది. శ్రీశిష్య స్వాములు కంచి కామకోటి పీఠాన్ని 71వ అధిపతిగా అధిష్ఠించబోతున్నారు. 'నడిచే దైవం'గా జగత్ ప్రసిద్ధి చెందిన శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారు... ప్రస్తుత స్వామివారికి 'శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి' అని నామకరణం చేశారు. వారి సత్యవ్రతం సర్వజన విదితం. ఆయన నామధేయానికే 'సత్యం' అనే విశేషణాన్ని అలంకరించి 'శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి'గా ... శిష్య స్వామికి ప్రస్తుత పీఠాధిపతి నామకరణం చేయడం ముదావహం.

## ఆద్యంతం నేత్రపర్వం

ఈ దీక్షా స్వీకారోత్సవం జరిగిన ప్రదేశ విశిష్టతను క్లుప్తంగా తెలుసుకుందాం. అంబికకు 'లలితా త్రిశతి'లో 'కామకోటి నిలయ' అనే పేరు ఉంది. ఇక్కడ ఆ తల్లి... గురురూపిణి, బ్రహ్మవిద్యా స్వరూపిణి. ఆమె ఆకాశరూపంలో వ్యాప్తి చెంది ఉంది. ఆమె 'ఈషణాత్రయా'న్ని (ధనేషణ, పుత్రేషణ, లోకేషణ) హరింపజేస్తుంది. శిష్య స్వాములకు అద్వైత ప్రతిపాదకాలైన మహా వాక్యాల ఉపదేశం ఆ దేవాలయంలోని పంచగంగ సరస్సు తీరంలో జరిగింది. కంచి కామకోటి పీఠంలో నాలుగు మహావాక్యాలను బోధించడం ఒక విశిష్టత. గురుశిష్యుల కలయిక సమయంలో... పక్షులు తమ కిలకిలారవంతో... ఆ రూపంలో విహరిస్తున్న దేవతలుగా కనిపించడం అపూర్వ సాక్ష్యం. అలాగే శిష్యుని శిరస్సుపై సాలగ్రామాన్ని గురుస్వామి ఉంచి అభిషేకించినప్పుడు... అన్నవరంలో కుంభవృష్టి కురవడాన్ని యాదృచ్ఛికంగా భావించలేం. శిష్య స్వామి సన్యాస దీక్ష కార్యక్రమం సందర్భంగా... కనీసం 10 వేల మంది ఆ సరస్సు దగ్గర ఆశీనులయ్యారు. కాంచీపుర వీధుల నిండా భక్తజన సందోహం కనిపించింది. శ్రీ శంకర విజయేంద్ర సరస్వతికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రార్థనలు అందజేసి, ఈ దీక్షా కార్యక్రమం మహత్తును కొనియాడారు. శ్రీ స్వామివారిని గుజరాత్ రాష్ట్ర పర్యటనకు ఆహ్వానించారు. అనేకమంది ప్రముఖులు హాజరైన ఈ వేడుకకు... తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి భక్తునిగా రావడం విశేషం. "బాసర అమ్మవారికి అమూల్యమైన సేవలు అందించిన శిష్య స్వామి... పీఠాన్ని అధిష్ఠించడం తెలంగాణ ప్రజలందరికీ సంతోషదాయకం, గర్వకారణం" అని తన ఆనందాన్ని వ్యక్తపరచిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధన్యులు.

# ఆడ పులులు సంకల్పం




కొద్ది రోజుల కిందట... అడవిలో తప్పిపోయిన నిర్మల్ జిల్లా కప్పనపల్లి మహిళా కూలీలను వెతికి పట్టుకువచ్చింది 'టీమ్ శివంగి'. చిమ్మచీకటిలో... దట్టమైన అరణ్యంలో... కూంబింగ్ నిర్వహించిన ఆ కమాండో బృందం అంతటా ప్రశంసలు అందుకుంది. ఇరవై మంది మహిళా కానిస్టేబుళ్లతో ఏర్పాటైన 'టీమ్ శివంగి'... నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల మానస పుత్రిక. పోలీసు వ్యవస్థలో మహిళలను శివంగుల్లా తీర్చిదిద్దడానికి... మగవారికి దీటుగా నిలబెట్టడానికి... తీసుకువచ్చిన ఈ 'టీమ్' విశేషాలు 'నవ్య' పాఠకుల కోసం. "మహిళా పోలీసులు ఎందులోనూ తక్కువకాదు. అవకాశం కల్పిస్తే మగ పోలీసులతో సమానంగా సేవలు అందించగలరు. అది నిరూపించడానికే 'టీమ్ శివంగి' ఫోర్స్‌ను ఏర్పాటు చేశాను. ఇప్పటికే జిల్లాలో మహిళా పోలీసులకు అనేక కీలక బాధ్యతలు అప్పగించాం. వారిలో దాగివున్న ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహిస్తున్నాం. అంతేకాదు... వారిలో మనోధైర్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ నేపథ్యంలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా 'టీమ్ శివంగి' పేరుతో కమాండో బృందాన్ని ఏర్పాటు చేశాం. ఈ బృందం సభ్యులు నిర్మల్ జిల్లా కప్పనపల్లి గ్రామంలోని దట్టమైన అడవుల్లో తప్పిపోయిన నలుగురు మహిళా కూలీలను వెతికి తేవడం అందరూ చూశారు. ఎంతో సాహసంతో రాత్రింబవళ్లూ కూంబింగ్ చేసి వారిని సురక్షితంగా ఇళ్లకు చేర్చారు"... అంటారు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల. రాబోయే రోజుల్లో ఈ కమాండోసకు ఆమె మరిన్ని కీలక బాధ్యతలు అప్పగించబోతున్నట్టు ఆమె చెప్పారు. ప్రయోగాత్మకంగా జానకి చేపట్టిన అనేక ప్రాజెక్టుల్లో 'టీమ్ శివంగి' ఒకటి. మహిళా సమస్యల పరిష్కారానికి, సైబర్ నేరాల అదుపునకు శాఖలోని చురుకైన మహిళా కానిస్టేబుళ్లను గుర్తించి, పురుష పోలీసులతో సమానంగా బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఇప్పటికే పెట్రోలింగ్, వెహికిల్ చెకింగ్ వంటి క్లిష్టమైన పనులను వారికి కేటాయిస్తున్నారు. 'కేజీబీవీ'ల్లో చదువుతున్న విద్యార్థినులకు అండగా 'పోలీసు అక్క' పేరిట చేపట్టిన కార్యక్రమానికి అంతటా ప్రశంసలు అందుతున్నాయి. ఇలా ఎన్నో. ఈ క్రమంలోనే 'టీమ్ శివంగి' రూపుదాల్చింది.

## ఎందులోనూ తక్కువ కాదు...

జిల్లా పోలీసు శాఖలోని 20 మంది మహిళా కానిస్టేబుళ్లతో ఏర్పాటైన 'టీమ్ శివంగి'కి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా వీరందరూ 45 రోజులపాటు హైదరాబాద్‌లో కమాండోస్ శిక్షణ తీసుకున్నారు. శివంగి అంటే ఆడ పులి. మహిళలను అంత శౌర్యవంతులుగా తయారుచేయడమే ఈ 'టీమ్' ఏర్పాటు లక్ష్యం. జాతీయ స్థాయిలో ఎన్ఎసజీ, రాష్ట్ర స్థాయిలో గ్రేహౌండ్స్ దళాలకు దీటుగా 'శివంగి' కమాండోస్ అన్నింటా తర్ఫీదు పొందారు. శారీరక దారుఢ్యం, పరుగు పందేలు, వెరైటికల్ రోప్ క్లైంబింగ్, పోరాట నైపుణ్యాలు, పేలుడు పదార్థాల నిర్వహణలో శిక్షణ, ఆధునిక ఆయుధాల వినియోగం, వెపన్ హ్యాండ్లింగ్, ఫీల్డ్ సిగ్నల్స్, మ్యాప్ రీడింగ్, మ్యాప్ లేకుండా నేవిగేషన్, శత్రువుల కదలికలు, అడవిలో సంకేతాలను చదవడం, నిఘా పద్ధతులు, ఆకస్మిక దాడి, ఎదురుదాడి కసరత్తులు, రహస్య స్థావరాలపై దాడులు చేయడం వంటి అంశాలతో కూడిన కఠినమైన శిక్షణ కార్యక్రమంతో వీళ్లు రాటుదేలారు.

## సాహసోపేతంగా...

ఆ మధ్య నిర్మల్ జిల్లాలోని మామడ మండలం కప్పనపల్లి గ్రామానికి చెందిన నలుగురు తునికాకు మహిళ కూలీలు దట్టమైన అడవుల్లో తప్పిపోయారు. గ్రామస్తుల నుంచి ఫిర్యాదు అందుకున్న ఎస్పీ జానకీ షర్మిల... వెంటనే 'టీమ్ శివంగి' కమాండోలను రంగంలోకి దింపారు. ఎస్పీ నేతృత్వంలోని ఈ టీమ్... దట్టమైన అడవిలో రాత్రంతా కూంబింగ్ నిర్వహించింది. ఎంతో ధైర్యసాహసాలతో అడవిని వడపోసి... తప్పిపోయిన నలుగురు మహిళా కూలీలనూ సురక్షితంగా తీసుకువచ్చింది. తమ సత్తా ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పింది. పురుష కమాండోసకు దీటుగా... దట్టమైన అడవిలో, చిమ్మ చీకటిని లెక్క చేయకుండా కూంబింగ్ నిర్వహించిన తీరు ప్రశంసలు అందుకుంది.

**కొండూరి రవీందర్, నిర్మల్**

ఇప్పటికే జిల్లాలో మహిళా పోలీసులకు అనేక కీలక బాధ్యతలు అప్పగించాం. వారిలో దాగివున్న ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహిస్తున్నాం. అంతేకాదు... వారిలో మనోధైర్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ నేపథ్యంలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా 'టీమ్ శివంగి' పేరుతో కమాండో బృందాన్ని ఏర్పాటు చేశాం.

# పుష్కర సరస్వతి సమాచారం

నదులను దేవతలుగా భావించి, పూజించే సంస్కృతి మనది. మన జీవన అవసరాలను తీర్చే నదులకు కృతజ్ఞతలు తెలుపుకొనే సంప్రదాయాన్ని పుష్కరాల రూపంలో పూర్వులు నిర్దేశించారు. తదనుగుణంగా ఒక్కొక్క రాశిలో బృహస్పతి ప్రవేశించినప్పుడు... ఒక్కొక్క నదికి పుష్కరాలు జరుగుతాయి. పన్నెండు ప్రధాన నదులకు... పన్నెండేళ్ళకు ఒక్కోసారి పుష్కరాలు వస్తాయి. ఆ పుష్కర నదుల్లో సరస్వతి ఒకటి. మిగిలిన నదుల్లా కాకుండా అంతర్వాహినిగా ప్రవహించడం ఈ నది ప్రత్యేకత. ఋగ్వేదంలో, పురాణాల్లో సరస్వతీ నది ప్రస్తావన ప్రముఖంగా ఉంది. పవిత్రమైన సప్త నదుల్లోనూ సరస్వతికి విశిష్ట స్థానం ఉంది. అందుకే, స్నానం చేసినప్పుడు... గంగే చ యమునే చైవ గోదావరీ సరస్వతీ... నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు... అంటూ ఈ నదులను తలచుకోవడం పుణ్యప్రదమని చెప్పారు పెద్దలు. బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించినప్పుడు సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. ఈ ఏడాది మే 15 నుంచి 26వ తేదీ వరకూ పన్నెండు రోజుల పాటు సరస్వతీ నదికి పుష్కరాలు జరగబోతున్నాయి. ఎక్కడ?: సరస్వతీ నది పుట్టిన చోటుగా పరిగణించే ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని బదరీనాథ్ సమీపంలో ఉన్న మానా గ్రామంలో పుష్కర స్నానాల కోసం ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సరస్వతీ నది... అలకనంద నదికి ఉపనది. కేశవ ప్రయాగ దగ్గర అలకనందలో కలుస్తుందంటారు. అలాగే సరస్వతీ నది అంతర్వాహినిగా... ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో, గుజరాత్‌లోని సోమనాథలోని త్రివేణీ సంగమాల్లో, రాజస్థాన్‌లోని పుష్కర్‌లో కలుస్తుందనే విశ్వాసం ఉంది. ఆ ప్రాంతాల్లో కూడా పుష్కరాలను నిర్వహిస్తున్నారు.

## కాళేశ్వరంలో ప్రతిష్ఠాత్మకంగా...



తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం... సరస్వతీ నది పుష్కరాలకు సిద్ధమవుతోంది. గోదావరి, ప్రాణహిత నదులతో సరస్వతి కలిసే త్రివేణీ సంగమంలో పుష్కర స్నానాల కోసం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 15 నుంచి 26 వరకు జరిగే పుష్కరాల్లో భాగంగా... శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో నిత్యం వివిధ హెూమాలను నిర్వహిస్తారు. అలాగే ప్రధాన ఘాట్ వద్ద నదీ హారతి కార్యక్రమం ఉంటుంది. శ్రీ మాధవానంద సరస్వతి, శ్రీ పరిపూర్ణానంద స్వామి, శ్రీ సచ్చిదానంద సరస్వతి, శ్రీ విద్యాశంకర భారతి, ఆచార్య సంవిదానంద సరస్వతి మహారాజ్, శ్రీ జగద్గురు విద్యారణ్య భారతి, శ్రీ యోగానంద సరస్వతి తదితర ఆధ్యాత్మిక ప్రముఖులు ఈ పుష్కరాలకు హాజరై ప్రార్థనలు చేస్తారు, అనుగ్రహభాషణలు చేసి, భక్తులకు ఆశీస్సులు అందజేస్తారు. పుష్కరాల కోసం తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలతో సహా పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నారు. పవిత్ర స్నానాలు ఆచరించిన భక్తులు శ్రీ మహా సరస్వతి అమ్మవారి ఆలయం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంతో పాటు సమీప ఆలయాల సందర్శించుకోవచ్చు.


ఈ నూనె వాడితే..

# గుండెకు చాలా మంచిది



శరీరంలో కొలెస్ట్రాల్ తగ్గించడంలో.. రెండు రకాల కొవ్వులు ఉన్నాయి. అవి.. ఆరోగ్యకర, అనారోగ్యకరమైన కొవ్వులు. వీటిలో చెడు కొవ్వులు.. శరీరానికి హాని చేస్తాయి. చెడు కొలెస్ట్రాల్ శరీరంలో అధికంగా చేరి.. మనిషిని అనారోగ్యానికి గురి చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ వల్ల కాలేయం, గుండెకు సంబంధించిన జబ్బులతోపాటు ఊబకాయం తదితర సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయి. ఒకవేళ శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ఉందని తెలిస్తే.. ఈ కింది చిట్కాలు ఫాలో అయితే చాలు. వాటిని తగ్గించుకోవచ్చు. అవి ఏటంటే.. శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఐదు రకాల నూనెలు సహాయపడుతాయి. శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడే నూనెలతో మీ గుండెను ఆరోగ్యంగా పదిలంగా ఉంచుకోవచ్చు. నువ్వుల నూనె: ఈ నూనెలో పొగ శాతం అధికంగా ఉంటుంది. ఇందులో కొలెస్ట్రాల్ స్థాయి తక్కువగా ఉంటుంది. ప్రతి టేబుల్ స్పూన్‌లో 5 గ్రాముల కంటే ఎక్కువ మోనోశాచురేటెడ్ కొవ్వుతోపాటు 2 గ్రాముల కొవ్వు ఉంటుంది. ఈ నువ్వుల నూనె.. కూరలు చేయడానికి లేకుంటే సలాడ్‌లో తయారీలో ఉపయోగించవచ్చు. కానీ నువ్వుల నూనెలో కొద్ది పాటి వగరు ఉంటుంది. దీని కారణంగా వంటల్లో వినియోగించడానికి పలువురు సందేహిస్తారు. వేరుశెనగ నూనె: ఈ నూనెలో చాలా పోషకాలుంటాయి. మార్కెట్‌లో ఈ నూనె ధర అధికంగా ఉంటుంది. అలాగే ఈ నూనెలో కొలెస్ట్రాల్ స్థాయిలు సైతం స్వల్పంగా ఉంటాయి. అందువల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అంతేకాదు క్యాన్సర్ వ్యాధిని నిరోధించడంలో సైతం సహాయ పడుతుంది.ఈ నూనె వినియోగంతో గుండె పనితీరును మెరుగు పరచుకోవచ్చు. నాడీ వ్యవస్థ మెరుగుపరచడానికి.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేయటానికి..రక్తపోటును తగ్గించటానికి.. చర్మాన్ని రక్షించడంలో వేరు శనగ నూనె కీలక పాత్ర పోషిస్తుంది. ఆలివ్ ఆయిల్: ఆలివ్ ఆయిల్‌లో కొలెస్ట్రాల్ ఉండదు. దీనిని ఎక్కువగా సలాడ్‌లు లేదా పాస్తాలో ఉపయోగిస్తారు. ఆలివ్ ఆయిల్‌లో ఒలియోకాంతల్ అనే పదార్థం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌తోపాటు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ నూనె రక్తంలో కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్ ట్రైగ్లిజరైడ్స్ స్థాయిని తగ్గిస్తుంది. అలాగే ఆలివ్ ఆయిల్‌లో ఉండే గుండె-ఆరోగ్యకరమైన కొవ్వులు మంచి కొలెస్ట్రాల్ స్థాయిని మెరుగుపరుస్తుంది. చియా సీడ్ ఆయిల్: ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్, ఇది గుండె ఆరోగ్యకరమైన ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల ఉత్పత్తికి దోహదం చేస్తుంది. చియా విత్తనాలు ఫైబర్, ప్రోటీన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. బంగారు రంగులో ఉండే నూనెను చియా అంటారు. ఇది తక్కువ ఫ్రైయింగ్, పాస్తా, సలాడ్‌ల తయారీలో వినియోగిస్తే మంచిది. ఇది తక్కువ రుచిని కలిగి ఉంటుంది. వీటిలో ఫైబర్ స్వల్పంగా ఉంటుంది. కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్‌తోపాటు రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలను ప్రోత్సహించడంలో దోహదపడుతోంది. అవోకాడో ఆయిల్: అవోకాడో నూనెలో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి, ముఖ్యంగా ఒలేయిక్ యాసిడ్, ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది, రక్తపోటును తగ్గించడంతోపాటు గుండె జబ్బుల నుంచి రక్షిస్తుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్‌లను కలిగి ఉంటుంది. అవకాడో ఆయిల్ శరీరం సహజంగా తయారు చేయలేని లుటిన్ వంటి ఆరోగ్యకరమైన యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. కాబట్టి అవోకాడో ఆయిల్‌తో సహా కంటి ఆరోగ్యాన్ని పెంపొందించే లుటిన్‌ని పొందవచ్చు.

# సలహా గర్భాశయంలో గడ్డలుంటే?



డాక్టర్! నా వయసు 30 ఏళ్లు. పెళ్లై ఐదేళ్లయినా పిల్లలు కలగడం లేదు. వైద్య పరీక్షల్లో ఫైబ్రాయిడ్లు ఉన్నాయని తేలింది. పిల్లలు కలగకపోవడానికి ఫైబ్రాయిడ్లే కారణమా? వీటిని తొలగించుకునే మార్గం లేదా?

**- ఓ సోదరి, విశాఖపట్నం.**

పునరుత్పత్తి వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించే గర్భాశయంలో ఫైబ్రాయిడ్లు అనే గడ్డలు కొందరు మహిళల్లో తయారవుతూ ఉంటాయి. ఇవి రకరకాల పరిమాణాల్లో ఉంటాయి. ఒకటి నుంచి రెండు సెంటీమీటర్ల కంటే చిన్న ఫైబ్రాయిడ్లను వైద్య చికిత్స సహాయంతో తగ్గించుకోవలసి ఉంటుంది. ఫైబ్రాయిడ్స్ ఉన్న మహిళల్లో నెలసరి స్రావంలో రక్తపు గడ్డలు కనిపించడం, నొప్పి లాంటి లక్షణాలు ఉంటాయి. ఒకవేళ ఫైబ్రాయిడ్స్ చాలా పెద్దవిగా ఉంటే, గర్భసంచి పక్కన ఉండే మూత్రాశయం మీద ఒత్తిడి పడడం మూలంగా మూత్రసంబంధ సమస్యలు (తరచూ మూత్రవిసర్జన చేయవలసి రావడం, మూత్రవిసర్జన పూర్తిగా జరగకపోవడం) మొదలవుతాయి. అలాగే కడుపులో నొప్పి, కడుపు ఉబ్బరం, కొన్నిసార్లు జీర్ణ సమస్యలు కూడా తలెత్తే అవకాశాలుంటాయి. కొన్ని రకాల ఫైబ్రాయిడ్లు గర్భసంచి లోపలి పొరల్లో ఏర్పడతాయి. వీటి వల్ల గర్భస్రావం జరిగిపోవడం, గర్భం దాల్చలేకపోవడం లాంటి సమస్యలు తలెత్తుతాయి. కొందర్లో ఫైబ్రాయిడ్లు ఉన్నప్పటికీ ఎటువంటి లక్షణాలూ కనిపించకపోవచ్చు. ఇలాంటప్పుడు ఆరు నెలలు లేదా ఏడాదికోసారి అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయుంచుకుంటూ ఫైబ్రాయిడ్ల పరిమాణాన్ని కనిపెడుతూ ఉండాలి. అలాగే కొందరు మహిళల్లో పెద్ద సైజు ఫైబ్రాయిడ్లు ఉంటాయి. ఇతరత్రా వైద్య చికిత్సలు ఫలితాన్నివ్వవు. కాబట్టి సర్జరీ ద్వారా మాత్రమే వాటికి చికిత్స చేయవలసి ఉంటుంది. ఫైబ్రాయిడ్‌ను మాత్రమే తొలగించే మయోమెక్టమీ లేదా ఫైబ్రాయిడ్స్‌తో పాటు, గర్భసంచిని కూడా తొలగించే హిస్టరెక్టమీ సర్జరీలను ఎంచుకోవలసి ఉంటుంది. అయితే ఎవరికి ఏ సర్జరీ అవసరం అనేది వారి వారి వయసు, ఫైబ్రాయిడ్ మూలంగా తలెత్తే సమస్యల మీద ఆధారపడి ఉంటుంది. యువతుల్లో ఫైబ్రాయిడ్ల వల్ల గర్భధారణ సమస్యలున్నా, నెలసరి సమస్యలున్నా ఫైబ్రాయిడ్ గడ్డను మాత్రమే తొలగించే మయోమెక్టమీ సర్జరీ అవసరం అవుతుంది. అలా కాకుండా పిల్లలు కలిగి, 40 నుంచి 45 ఏళ్లు దాటి, ఫైబ్రాయిడ్ పరిమాణం వేగంగా పెరుగుతున్న పరిస్థితి ఉంటే, ఫైబ్రాయిడ్‌తో పాటు గర్భసంచిని కూడా తొలగించవలసి ఉంటుంది. ఇలా ఫైబ్రాయిడ్ సైజును బట్టి, వయసును బట్టి, బాధిస్తున్న సమస్యలను బట్టి సర్జరీ అవసరాన్ని వైద్యులు అంచనా వేస్తారు.

# వంటింటి పదార్థాలతో "హెల్దీ లివర్"-

: శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో కాలేయం ఒకటి. రక్తాన్ని శుభ్రపరచడం, విష పదార్థాలను విచ్ఛిన్నం చేయడంతో పాటు జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి దోహదపడుతుంది. కానీ చాలా మంది గుండె, కిడ్నీల పనితీరు బాగుండాలని అనేక జాగ్రత్తలు తీసుకుంటారు కానీ, కాలేయం గురించి పెద్దగా పట్టించుకోరు. కాలేయం ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తప్పనిసరి అని వైద్యులు సూచిస్తున్నారు. కొన్ని ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని, మరికొన్ని వాటి జోలికి పోవద్దని సూచిస్తున్నారు. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! పసుపు : పసుపు అనేది భారతీయ వంటల్లో సాధారణంగా ఉపయోగించేది. ఇందులో ఉన్న కర్కుమిన్ అనేది కాలేయాన్ని రక్షించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. కాలేయంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి కర్కుమిన్ దోహదపడుతుందని %చీఖఅశీఖుశ్రీ ాఱఎతీఖుతీఎ శీట వీవఎఱఎఱఅవ% అధ్యయనంలో పేర్కొంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అనేవి కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయని నిపుణులు పేర్కొన్నారు. ఇది జీర్ణక్రియ మెరుగుపరచడంతో పాటు కాలేయంలో ఉన్న విషపదార్థాలను తొలగించడంలో సహాయపడతాయని తెలిపారు. కూరల్లో, టీ లేదా వెచ్చని పాలలో చిటికెడు పసుపు వేసుకోవడం వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

ఉసిరి

ఉసిరి : ఆయుర్వేదంలో ఉసిరికి ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు కాలేయ కణాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయని నిపుణలు చెబుతున్నారు. ఆమ్లా అనేది కాలేయంలో ఉన్న విష పదార్థాలను తొలగించడం వల్ల మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. వీటిని క్రమం తప్పకుండా తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు కాలేయ పనితీరుపై ప్రయోజనకరమైన ప్రభావం ఉంటుందని పేర్కొంది.

వెల్లుల్లిజి

వెల్లుల్లి : ఇది చూడడానికి చిన్నగా ఉండవచ్చు, కానీ దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇది కాలేయ ఎంజైమ్?లను పెంచడంతో పాటు ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడానికి సహాయపడుతుందని తెలిపారు. అంతేకాకుండా కాలేయంలో ఉన్న విషపదార్థాలను

### ఆ హీరోలు నన్ను రాత్రిసమయంలో రమ్మని ఇబ్బందిపెట్టారు..

# ఓపెన్‌గా చెప్పిన స్టార్ హీరోయిన్



ఇండస్ట్రీని వేధిస్తున్న సమస్యల్లో క్యాస్టింగ్ కౌచ్ ఒకటి.. అన్ని రంగాల్లో ఈ సమస్య ఉన్న ఇండస్ట్రీ కావడంతో కాస్త ఎక్కువగా వార్తల్లో వినిపిస్తుంది. హీరోయిన్స్ ఇప్పటికే చాలా మంది క్యాస్టింగ్ కౌచ్ గురించి, తమకు ఎదురైన చేదు అనుభవాల గురించి మాట్లాడరు. అంతే కాదు కొంతమంది స్టార్ హీరోల మీద, నిర్మాతల మీద కూడా రోపణలు చేశారు. చిన్న చిన్న నటుల దగ్గర నుంచి పెద్ద పెద్ద స్టార్స్ వరకు తాము ఎదుర్కొన్న లైంగిక వేధింపుల గురించి బయట పెట్టారు. వారిలానే ఓ స్టార్ హీరోయిన్ కూడా అదే సమస్య ఎదుర్కొంది. అంతే కాదు రాజీకి ఒప్పుకోలేదని ఆఫర్స్ కూడా లేకుండా పోయాయి అని ఎమోషనల్ అయ్యింది. ఇండస్ట్రీలో ఆమె ఒకప్పుడు హాట్ బ్యూటీగా మంచి క్రేజ్ తెచ్చుకుంది. తన అందాలతో ఇండస్ట్రీని ఊపేసింది. కానీ ఇప్పుడు ఆఫర్స్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఎదురైంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.. ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ ఇప్పుడు ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. వారిలో ఈ హీరోయిన్ ఒకరు. ఆమెకు ఎంతో మంది ఫ్యాన్స్ ఉన్నారు. బోల్డ్ నెస్ కు కేరాఫ్ అడ్రస్ ఆమె.. ఇంతకూ ఆమె ఎవరంటే.. చాలా మంది ఫేవరేట్ హీరోయిన్స్‌లో మల్లికా షెరావత్ ఒకరు. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణించింది ఈ చిన్నది. పెద్ద పెద్ద స్టార్ హీరోయిన్స్ ను కూడా బీట్ చేసింది ఈ చిన్నది. ఎంతో మంది స్టార్ హీరోల ల్లో నటించింది. అలాగే హాలీవుడ్ లోనూ నటించింది మల్లికా షెరావత్. మల్లికా షెరావత్ లతో పాటు వ్యక్తిగత విషయాల వల్ల వార్తల్లో ఎక్కువగా నిలిచింది. చాలా మంది స్టార్ హీరోలతో మల్లికా షెరావత్ డేటింగ్ చేసిందన్న అప్పట్లో తెగ వైరల్ అయ్యాయి. ఇక ఇప్పుడు మల్లికా షెరావత్ లకు దూరంగా ఉంటుంది. ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడిపేస్తోంది. గతంలో మల్లికా షెరావత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. చాలా మంది హీరోలు నన్ను రాత్రి సమయంలో కలవాలి అని అడిగేవారు. అయినా నేను ఎందుకు రాత్రి సమయంలో వెళ్ళాలి. ల్లో బోల్డ్ గా నటించినంత మాత్రానా నేను ఆ హీరోలు చెప్పినట్టు వినాలా..? రాత్రి సమయంలో రమ్మని నన్ను చాలా ఇబ్బంది పెట్టారు. పెద్ద హీరోలతో రాజీకి ఒప్పుకోకపోవడంతో ప్రస్తుతం నా చేతిలో లు లేకుండా పోయాయి అని అన్నారు మల్లికా షెరావత్. నేను ఆ టైప్ కాదు. నేను తెరపై బోల్డ్ సన్నివేశాల్లో నటించానని.. హీరోల చెప్పిందల్లా చేయడాన్ని నేను ఎప్పుడూ అంగీకరించలేను అంటూ మల్లికా చెప్పింది. ఇప్పుడు ఈ కామెంట్స్ వైరల్ గా మారాయి.


### కేకపుట్టించిన కావ్య థాపర్..

# అమ్మడి వయ్యారాలు కుర్రాళ్ళు ఫిదా

కావ్య థాపర్.. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన ఈ చిన్నది. కావ్య ప్రధానంగా తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటిస్తుంది. 2013లో "తత్కాల్" అనే హిందీ లఘు చిత్రంతో తన కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత పతంజలి, మేక్‌మైట్రిప్, కోహినూర్ వంటి పలు ప్రకటనల్లో నటించింది. కావ్య థాపర్.. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన ఈ చిన్నది. కావ్య ప్రధానంగా తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటిస్తుంది. 2013లో "తత్కాల్" అనే హిందీ లఘు చిత్రంతో తన కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత పతంజలి, మేక్‌మైట్రిప్, కోహినూర్ వంటి పలు ప్రకటనల్లో నటించింది. 2018లో "ఈ మాయ పేరేమిటో" చిత్రంతో తెలుగు రంగంలో అడుగుపెట్టింది, ఇది ఆమె తొలి తెలుగు చిత్రం. ఆతర్వాత 2019లో "మార్కెట్ రాజా ' అనే తమిళ చిత్రంతో తమిళ రంగంలోకి ప్రవేశించింది. వీటితోపాటు 2022లో "మిడిల్ క్లాస్ లవ్"




చిత్రంతో హిందీ ల్లో అడుగుపెట్టింది. "ఏక్ మినీ కథ" (2021), "పిచ్చైక్కారన్



2" (2023), "ఈగల్" (2024), "విశ్వం" (2024) ల్లో నటించి ఆకట్టుకుంది. "ఈగల్" ఆమె అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇటీవల రామ్ పోతినేని హీరోగా నటించిన డబుల్ ఇస్మార్ట్ లో నటించింది. ఈ కూడా కావ్య థాపర్ కు సక్సెస్ అందించలేదు. అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ ఈ చిన్నదానికి సాలిడ్ హిట్ మాత్రం దక్కడం లేదు. డబుల్ ఇస్మార్ట్ తర్వాత కావ్యకు అనుకున్నంతగా ఆఫర్స్ రావడం లేదు. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో ఫుల్ బిజీగా ఉంది. ఈ బ్యూటీ రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం విదేశాల్లో విహరిస్తోంది ఈ చిన్నది. అక్కడి నుంచి కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ భామ.

### వీరమల్లు పరాక్రమం చూపించేది జూన్‌లోనా..

# కొత్త రిలీజ్ డేట్‌పై ఆసక్తికర చర్చ



రాజకీయాలలోకి వచ్చాక పవన్ కళ్యాణ్ సినిమాలు చేయడం పూర్తిగా తగ్గించేశారు. ఆయన ఎప్పుడో కమిటైన హరిహర వీరమల్లు చిత్రం పూర్తి చేసి త్వరగా ప్రేక్షకుల ముందుకు తేవాలని అనుకున్నా కూడా అది కుదరడం లేదు. రిలీజ్ డేట్ చెప్పడం%ఔ%సడెన్ గా వాయిదా వేయడం గత ఏడాదిగా చూస్తూనే ఉన్నాం. దాదాపు 12 సార్లు మూవీ రిలీజ్ వాయిదా పడింది. చివరిగా మే 9న రిలీజ్ అంటూ మరో తేదీ ప్రకటించారు. కానీ పవన్ అప్పటికి పూర్తి చేయాల్సిన పార్ట్ మిగిలిపోవడంతో చిత్రం తిరిగి వాయిదా పడింది. అయితే ఇటీవల చిత్రానికి సంబంధించి ఓ అప్‌డేట్ ఇచ్చారు. మూవీ షూటింగ్ పూర్తైందని తెలిపారు. దీంతో అందరు మూవీ జూన్‌లో వస్తుందేమో అని అనుకుంటున్నారు. తాజాగా హరిహర వీరమల్లు రిలీజ్ డేట్‌కి సంబంధించిన ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఈ మూవీ జూన్ 12 రిలీజ్ కానున్నట్లు టికెట్స్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో తెలిపింది. దీనికి సంబంధించి ఓ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, ఇదే రిలీజ్ డేట్ అంటూ పవన్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ కూడా ఫిక్స్ చేసేస్తున్నారు. మరి ఇది నిజమా? అబద్దామా? అన్నది తేల్చా ల్సింది మేకర్స్. వాళ్లు అధికారికంగా ఇంకా ఎలాంటి రిలీజ్ డేట్ ప్రకటించలేదు. మరి ఈ తేదీ విషయంలో మేకర్స్ ఆలోచన చేస్తున్నట్లుగా లీక్ రావడంతో బుక్ మై షో ఇలా ప్రకటించి ఉంటుందా అనే దానిపై క్లారిటీ రావలసి ఉంది. అయితే ప్రస్తుతం సినిమాకి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. చిత్రీకరణ పూర్తయినంత వరకూ సీజీ పూర్తయింది. బ్లాక్ బస్టర్ సాంగ్స్, అదిరిపోయే ట్రైలర్ త్వరలోనే విడుదల కానున్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్‌ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చిత్రానికి సంబంధించి విడుదలైన లుక్స్, సింగిల్స్ ఆకట్టుకుంటున్నాయి.పవన్ సరసన నిధి అగర్వాల్ జంటగా నటిస్తుండగా.. బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తా, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు తదితరులు కీలక పాత్రలు పోషించారు.




# ఈ ఇద్దరి సౌత్ హీరోయిన్స్ రూటే సపరేటు..





సౌత్ నుంచి బాలీవుడ్ మీద ఫోకస్ చేస్తున్న స్టార్స్ అక్కడ స్పెషల్‌గా పీఆర్‌ను మెయిన్‌టైన్ చేస్తున్నారు. ముఖ్యంగా నార్త్ మీడియాలో రెగ్యులర్‌గా కనిపించాలంటే సరైన పీఆర్ ఉంటేనే సాధ్యమని ఫీల్ అవుతున్నారు. హీరోయిన్ల విషయంలో అయితే ఈ కల్చర్ మరీ ఎక్కువగా కనిపిస్తోంది. కానీ కొంత మంది బ్యూటీస్ మాత్రం మాకీ పీఆర్ పబ్లిసిటీ అవసరం లేదని తెగేసి చెబుతున్నారు. రంగంలో టాలెంట్‌తో పాటు సెల్ఫ్ ప్రమోషన్ కూడా చాలా అవసరం. అందుకే టాప్ స్టార్స్ కూడా సొంత పీఆర్ టీమ్‌ను మెయిన్‌టైన్ చేస్తుంటారు. తమ ప్రతీ మూవ్‌ను ఫ్యాన్స్‌కు రీచ్ అయ్యేలా స్ట్రాటజీస్ ప్లాన్ చేస్తారు. సౌత్ నుంచి నార్త్ ఎంట్రీ ఇచ్చిన హీరోలు, హీరోయిన్లు అందరూ ఇదే ఫార్ములాను ఫాలో అవుతారు. ప్రజెంట్ బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్ట్స్ చేస్తున్న సాయి పల్లవి మాత్రం తనకు పీఆర్ కల్చర్ మీద నమ్మకం లేదంటున్నారు. గతంలో పీఆర్‌ను పెట్టుకోవాలని సన్నిహితులు సలహా ఇచ్చారని, కానీ తాను నో చెప్పానన్నారు. పీఆర్ పబ్లిసిటీ వల్ల అవకాశాలు వస్తాయన్న నమ్మకం తనకు లేదన్న రౌడీ బేబీ, ఆడియన్స్ రెగ్యులర్‌గా న్యూస్‌లో చూస్తూ ఉంటే వాళ్లకు బోర్ కొట్టేస్తానని సెటైర్ వేశారు సహజ నటి సాయి పల్లవి. సాయి పల్లవి మాత్రమే కాదు గతంలో ప్రియమణి కూడా ఇలాంటి కామెంట్సే చేశారు. నార్త్‌లో వరుస లు చేసినా.. మీడియాలో ప్రియమణి పెద్దగా కనిపించరు ఈ సీనియర్ స్టార్ హీరోయిన్. ఈ విషయం ఆమెనే స్వయంగా అడిగితే... పాపారాజీస్‌కు తాను డబ్బులు ఇవ్వనని అందుకే తాను ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉండనని అసలు సీక్రెట్ బయట పెట్టారు. మరి నిజంగానే కెరీర్ మీద పీఆర్ ఇన్‌ఫ్లూయన్స్ ఉంటుందా..? ఉంటే ఏ స్థాయిలో ఉంటుంది..? ఈ విషయంలో ఎవరి ఆలోచన వారిది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710